RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 80 పేజీలు: 08 గురువారం04 సెప్టెంబర్ 2025




# ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు

ప్రజా గొంతుక డెస్క్ గుడి లేని ఊరు ఉండొచ్చు గానీ.. ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పేదలందరికీ ఇళ్లు వచ్చేలా చేయాలన్నా.. ధరణి భూతం నుంచి రైతులకు విముక్తి కల్పించాలన్నా సమర్థుడైన మంత్రి కావాలని భావించా. అందుకే, పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి గృహనిర్మాణ, రెవెన్యూ శాఖలు అప్పగించా. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి విజయవంతం చేశారు. ఇల్లులేని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తామని గతంలో వైఎస్ఆర్ ప్రకటించారు. రాష్ట్రంలో 2004 నుంచి 2014 మధ్య 22 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించి ఇచ్చింది. ఇందిరమ్మ ఇళ్లలోకి పేదలు ప్రవేశించినప్పుడు వచ్చే ఆనందం వెలకట్టలేనిది




# బీజేపీ బలం పెరుగుతోంది

ప్రజా గొంతుక డెస్క్ జిల్లా పోలింగ్ బూత్ అధ్యక్షుల, కార్యదర్శుల సమ్మేళనానికి ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు రావడం బీజేపీ బలం పెరుగుతోందనడానికి నిదర్శనమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. ప్రపంచంలోనే అత్యంత అతిపెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అన్నారు.

# ఏఐ క్యాపిటల్గా తెలంగాణ



ప్రజా గొంతుక డెస్క్ ఒక్క టెక్నాలజీనే కాకుండా అన్ని రంగాలకు చెందిన ప్రపంచ దిగ్గజ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందన్నారు. ఈ జాబితాలో జాగర్ కూడా చేరడంతో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అవుతుందని అభిప్రాయపడ్డారు. అని మంత్రిదుద్దిళ్ల శ్రీధర్ బాబు వివరించారు

# ఫేక్ ప్రచారాల పని పడతాం



ప్రజా గొంతుక డెస్క్ వైసీపీ నాయకులు అన్ని విషయాల్లోనూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరువుల కొరత.. రైతుల ఆందోళన అంటూ జరుగుతున్న దుష్ప్రచారంపై  సీఎం విలేకరుల సమావేశం నిర్వహించారు. వైసీపీ చేసే దుష్ప్రచారాల్లో రైతులు భాగంకావద్దని కోరారు. రాష్ట్రంలో సమృద్ధిగా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఆందోళన అవసరం లేదని తెలిపారు. . "ఫేక్ పార్టీ, నేరాలను నమ్ముకున్న పార్టీ విషపు విత్తనాలను చల్లుతోంది. కానీ, ఇది సీబీఎన్ ప్రభుత్వం. డ్రామాలు ఆడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ఎరువులు, యూరియాపై దుష్ప్రచారం చేసేవారిని జైలుకు పంపుతాం." అని హెచ్చరించారు

# దేశంలో కుస్తీ.. రాష్ట్రంలో దోస్తీ



ప్రజా గొంతుక డెస్క్ దేశంలో కుస్తీ, తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దోస్తీ చేస్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనపై, ఎన్నికల హామీలపై ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఏమో సీబీఐ మోదీకి జేబు సంస్థ అంటాడని..రేవంత్ రెడ్డి ఏమో సీబీఐ మంచి సంస్థ అని వాళ్ళకు విచారణను అప్పగిస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు.

# తిరుమలలో శ్రీవారి సేవకులకు శిక్షణ



ప్రజా గొంతుక డెస్క్ తిరుమలలో శ్రీవారి సేవకులకు శిక్షణ ఇవ్వనున్నామని టీటీడీ బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. 2000లో ప్రారంభమైన 'శ్రీవారి సేవ' ద్వారా ఇప్పటివరకు 17లక్షల మంది స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు. రోజూ 3,500 మంది టీటీడీలోని పలు విభాగాల్లో సేవలందిస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీవారి సేవ వ్యవస్థలో పలు సంస్కరణలు తీసుకువచ్చామని.. ఈ క్రమంలోనే శ్రీవారి సేవకులకు, గ్రూప్ సూపర్‌వైజర్లకు 'ట్రైనర్ల'తో నిరంతరం శిక్షణ ఇస్తామన్నారు. ట్రైనర్ల శిక్షణ కోసం ఐఐఎం(అహ్మదాబాద్), డైరెక్టర్ ప్లానింగ్ ఆఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో టీటీడీ వెబ్‌సైట్‌లో 'ట్రైనర్' మాడ్యూల్ అప్షన్‌ను బుధవారం నుంచి అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 సెప్టెంబర్ 2025



## వినాయక నిమజ్జనంకోసం ఏర్పాట్లు

భీమారం సెప్టెంబర్ 04 ప్రజాగొంతుక రిపోర్టర్ చంద్రశేఖర్ నాంపల్లి:వినాయక నిమజ్జనం దృష్టిలో ఉంచుకుని కొత్తగూడెం వూర చెరువు వద్ద యేర్పాట్లు పరిశీలించడం జరిగినది. కరెంటుపోల్స్, లైటింగ్ , క్లీనింగ్ ప్రేమిసెస్ , సెక్యూరిటీ మీషర్స్ తదితరఅంశాలు పరిశీలన చేయడం జరిగింది. ఇందులో భాగంగా భీమారం ఎస్ ఐ కె. శ్వేత,ఎంపీవో , డీటీ , ఏఈ , లైన్మెన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ డ్యాం క్రస్ట్ గేట్స్ మూసివేత తగ్గిన ఇన్ ఫ్లో...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:03నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్ కి ఇన్ ఫ్లో తగ్గటంతో క్రస్ట్ గేట్స్ ను ప్రాజెక్ట్ అధికారులు మూసివేశారు. ప్రస్తుతం ఇన్ ఫ్లో 51,565 క్యూసెక్కులు కాగా పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.90 అడుగుల వద్ద నీరు నిల్వ ఉంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా



ప్రస్తుతానికి 300.0315 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,211 క్యూసెక్కుల నీటిని, కుడి కాలువ పవర్ హౌస్ ద్వారా 10000 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాలువ ద్వార 5156 క్యూసెక్కుల నీటిని, ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని, రిజర్వాయర్ నుండి మొత్తం 5654 క్యూసెక్కుల నీటిని కెనాల్స్ ద్వారా విడుదల చేస్తున్నారు.

## రైతులకు ఎరువు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. రైతులకు ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని హెద్దెవా చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో పూర్తిగా విఫలమైందని,రైతులు ఎరువుల



దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్న ఒక్క బస్తా యూరియా కూడా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది సరైన వానలు కురవక పంటలు సాగు చేయలేని రైతులు ఈ సరైన పంటలు పండించుకుందామని సకాలంలో నాట్లు వేసిన రేవంత్ ప్రభుత్వం ఎరువులు సకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల గోస అర్థం చేసుకొని యూరియా సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుకు ఒక యూరియా బస్తా కాకుండా వారికి సరిపడే విధంగా యూరియా బస్తాలు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో రైతుల పక్షాన రాస్తారా కోలు,ధర్నా నిర్వహిస్తమాని హెచ్చరించారు.



## ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

ఇందిరమ్మ ఇండ్లుకు ముగ్గు వేసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో బుధవారం ఇందిరమ్మ ఇండ్లు కులకచర్ల అంగడి బజార్ 13వ వార్డ్ లో చాకలి లావణ్య మహిపాల్ నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోల్నని భీంరెడ్డి,ఇందిరమ్మ కమిటీ కన్వీనర్ సుంకిరెడ్డి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గు వేసి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్,మాజీ వార్డ్ మెంబెర్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్,మార్కెట్ డైరెక్టర్స్ నాగని ఎల్లయ్య,భరత్ రెడ్డి,టీ.రాములు, బిసి టౌన్ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, సి.ఆంజనేయులు ఎం.బిసి, సి.రాము,సత్యమ్మ,అమృతమ్మ, బచ్చమ్మ,చిట్టెమ్మ,లక్ష్మి,మొదలగు వాళ్ళు పాల్గొనడం జరిగింది.

## బీసీ ద్రోహులకు ప్రజాక్షేత్రంలోప్రజలేబుద్ధిచెబుతారు

## బీసీజేఏసీ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ మహేష్ వర్మ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా బుధవారం బీసీ జేఏసీ కార్యాలయంలో తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల కీలక సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా ఇంచార్జి మహేష్ వర్మ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ పోటీ చేస్తుందని తెలిపారు. తీన్మార్ మల్లన్న సారధ్యంలో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ లుగా పోటీ చేయాలని అనుకుంటున్న బీసీ, బహుజనుల అభ్యర్థులకు తీన్మార్ మల్లన్న తోడుగా ఉన్నారని, తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ అండగా ఉంటుందని స్పష్టం చేసారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలను, బహుజనులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. గత కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42శాతం అన్నిరంగాల్లో అమలుచేస్తామని,



9వ షెడ్యూల్ లో పొందు పరుస్తామని హామీ ఇచ్చి కేవలం రాజకీయ లబ్ది కొరకే ఎన్నికల్లో వాటా ఇచ్చి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కేవలం రాజకీయ లబ్ది పొందేందుకు మాత్రమే బీసీ వాదాన్ని వినిపిస్తున్నాయి తప్ప, బీసీల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయాన్ని బీసీ సమాజం గమనిస్తుందని అన్నారు. ప్రజా క్షేత్రంలోనే ప్రజలు ఓటుతో మీకు బుద్ధి చెబుతారని అన్నారు. మంచిర్యాల జిల్లా ప్రజలు చైతన్యం అయ్యారని మీ కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. తీన్మార్ మల్లన్న సారధ్యంలో మంచిర్యాల జిల్లాలో నూతన రాజకీయాలకు జీవం పోస్తామని స్పష్టం చేశారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. కిరాయి పార్టీల జెండాలు మోసింది చాలని, మన జెండాను మాత్రమే మనం మోసుకొని, మన ఓట్లతోనే మన రాజ్యాధికారాన్ని మనం సాధించుకుందామని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని, ఎన్నికల్లో పోటీచేసే ఆలోచన ఉన్న అభ్యర్థులు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ కార్యాలయంలో మీ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ పొలిటికల్ బీసీ జేఏసీ జిల్లా నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్ , ఎల్తపు రాజశేఖర్, పడాల శివతేజ, సీపతి సాయికిరణ్, మహమ్మద్ లతీఫ్, కొత్తూరి సంతోష్, కుంట రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీ లకు రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం లేదు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 3 బుధవారం బీసీ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్ట కుండా దాదాపు 8 నెలలు కాలాన్ని వృధా చేసిందని, మొక్కుబడులుగా కమిటీలు వేస్తూ చివరకు కులగణన రిపోర్టు కూడా బయట పెట్టలేదని అలాంటప్పుడు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే ఎలా నమ్ముతామని అనుమానం వ్యక్తం చేశారు.తమిళనాడు తరహాలో ఆర్టికల్ 31సి ప్రకారం చట్టం చేసి దాన్ని 9వ షెడ్యూల్లో



చేర్చితే 31బి ప్రకారం రాజ్యాంగ రక్షణ ఉండే అవకాశాలు ఉంటాయని అప్పుడే ఈ పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తే న్యాయస్థానాల్లోనూ కొట్టి వేసే పరిస్థితి ఉండదని, బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు అవకాశం ఉంటుందనిబీసీ రిజర్వేషన్లపై ముందుకు పోయి బీసీలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ భావించి తమిళనాడు రాష్ట్ర తరహాలో ప్రయత్నాలు చేసి ముందుకు వెళ్లి ఉంటే బీసీ రిజర్వేషన్లు ఇస్తుందన్న నమ్మకం బీసీ సమాజంలో కలిగేదని రాష్ట్రంలో అన్ని ప్రధాన పార్టీలను నడిపిస్తున్నది అగ్రవర్ల నాయకులే కాబట్టి వాళ్ల రాజకీయ లబ్ధి, స్వలాభం కోసమే బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వాడుకుంటున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందని చాలా రాష్ట్రాల్లో రిజర్వేషన్లను జీవోల ద్వారా 50 శాతం దాటి ఇవ్వాలని చూసినప్పుడు కోర్టులు కొట్టివేయడం చూసామన్నారు.గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అలాగే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రిజర్వేషన్ల పెంపు కోసం ప్రయత్నించగా హైకోర్టులు కొట్టివేసిన సంగతిని మరువద్దన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు

ప్రాధాన్యమివ్వాలి నియోజకవర్గ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు 20% శాతం సీట్లు కేటాయించి అధిక ప్రాధాన్యమివ్వాలని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని హన్మకొండలోని వారి సగృహంలో కలిసి వినతి పత్రాన్ని అందించిన నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ , వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరవి పరమేష్ ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 20% శాతం సీట్లు ఇవ్వాలని కోరడం జరిగిందని అన్నారు..లిఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే పెద్దలు శ్రీ దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న నేను తప్పక అమలు చేస్తామని అన్నారు, యూత్ కాంగ్రెస్ తోనే కాంగ్రెస్ పార్టీకి, దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు, యువత కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు కష్టపడి పని చేసే ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలోనే అధిక ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లా గౌడ్, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్కె షఫిక్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, శ్రీకాంత్, అవినాష్, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు..

## మన ఊరు మనబడి నిధుల విడుదల చేయాలి

గతంలో మన ఊరు మనబడి పనులు వెంటనే యుద్ధ ప్రాతిపదికంగా పనిచేయుచున్న చైర్మన్ లని కాంట్రాక్టర్లను ఒత్తిడి చేసిన వికారాబాద్ జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ నారాయణరెడ్డి స్పందించాలి. ప్రభుత్వం స్పందించకపోతే పాఠశాలలకు తాళాలు వేస్తాం. మాజీ ఎస్ఎంసి చైర్మన్ మరియు కాంట్రాక్టర్స్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఎస్ఎంసి చైర్మన్లు మరియు పనిచేసిన కాంట్రాక్టర్లతో పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మన ఊరు మనబడి కింద ప్రస్తుతం ఇన్చార్జి ఉన్న కలెక్టర్ నారాయణరెడ్డి పనులు వేగాంతం చేయాలని వెంబడిపడి కాంట్రాక్టర్లను వొత్తిడి చేశారు.డబ్బులు లేకున్నా బంగారం తాకట్టు పెట్టి అప్పులు చేసి పనులు చేశారు.పనులు పూర్తయిన రెండు సంవత్సరాలు



కావస్తున్న నేటికీ బిల్లులు చెల్లించకపోవడం చాలా విడ్డూరకరం అన్నారు.అప్పుడున్న అధికారులు నేటి ప్రభుత్వం నెమ్మకు నీరెక్కినట్టు వ్యవహారిస్తున్నారు.మేము చేసింది మా ఇంటి కోసం కాదు పాఠశాల అభివృద్ధికరకై పనిచేస్తే మా వెంబడే స్పందించి బిల్లులు ఇవ్వాలి లేని పక్షంలో పాఠశాలలకు తాళాలు వేస్తాం అని హెచ్చరించారు. వెంటనే జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎక్కడ ఉన్న స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,రవిచందర్,ముజాహీద్ పూర్ అరవింద్,కొత్తపల్లి రాజమౌని, వెంకటయ్య బొంరెడ్డి పల్లి,చెంద్రయ్య మల్లేపల్లి,వెంకటయ్య కుల్కచర్ల, బలిజ రవి బొంరెడ్డి పల్లి వెంకటయ్య గౌడ్ ఉన్నారు.

# ఖాదర్ పేట గ్రామ అధ్యక్షుడిగా గూడ మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెంతల రాజు నియామకం.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 03 సెప్టెంబర్ 2025.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, చెన్నారావుపేట మండలం ,ఖాదర్ పేట గ్రామ అధ్యక్షుడిగా గూడ మహేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ తెలిపారు.చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం,మండలం లోని గ్రామాల్లో నూతన కమిటీ నియమకాలలో భాగంగా వారిని ఎన్నుకున్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ, చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని, ఖాదర్ పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గూడ మహేందర్ ను , ప్రధాన కార్యదర్శి గా దామెరుప్పుల రాజు ను ,ఉపాధ్యాక్షులుగా కూసా కుమార్ ను ,సాయిబాబ కార్యదర్శి గా ,కేషపాక మల్లయ్య కోశాధికారి గా, గుంటి రాజశేఖర్ యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడి గా , కూసా కర్నాకర్ ప్రధాన కార్యదర్శి గా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నా పై నమ్మకంతో రెండవ సారి అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి, కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ మొగలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయాకయ్య గౌడ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్ ,చెవ్వ వెంకన్న ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ ,మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అమీరొద్దీన్ ,మార్కెట్ డైరెక్టర్ కుమార స్వామి ,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్, శంకరం తండా గ్రామ అధ్యక్షులు హనుమా నాయక్ , నాయకులు చిప్ప లక్ష్మణ్, కూస రాజయ్య, కూస వెంక ట్ రెడ్డి ,ఉప్పుల దేవేందర్, కుండే కుమారస్వామి, చాపల మధుకర్, కూస సుదర్శన్ , పెండ్లి రాజేందర్, నిలిగొండ సూరయ్య, గూడ రవీందర్ ,గూడ రాజు, గూడ రవి, కర్నూరి రాజ్ కుమార్, రాజు ,చింతం సతీష్, కొత్త పెల్లి వెంకటేష్, అరిగెల రాజేష్, అరిగెల రాజు, కుమారస్వామి ,కూస రాజు ,చెవ్వ యాదగిరి, మల్లయ్య, కే శీను, కూసా రామ్ కుమార్, రాజశేఖర్, కూస రవి ,పెండ్లి మల్లయ్య ,ఐలయ్య, రాజు ,చెట్టి రవి, సకినాల వేణు , శ్రీనివాస్ ,మేడిద అశోక్, పెల్లి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలి..

గణేష్ మండపాల వద్ద రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నాం..ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా యువత గణేష్ మండపాలను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాయని అదే విధంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం కోసం,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలవాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న గణేష్ మండపాల నిర్వాహకులను యువతను ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ యువత రక్తదానం పట్ల అవగాహనను పెంపొందించుకోవాలని రక్తదానం చేయడం అంటే ఇతరుల ప్రాణాలను కాపాడడం మాత్రమే కాకుండా మన ప్రాణాలను కూడా కాపాడుకోవడమే అనే విషయాన్ని యువత గుర్తించాలని అన్నారు.రక్తదానం చేసే వారిలో గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు రావని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలియజేయడం జరిగిందని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులైన యువత రక్తదానం చేయడానికి అవకాశం ఉంటుందని గణేష్ మండపాలను ఏర్పాటు చేసిన యువజన సంఘాలు యువత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని,కనీసం 30 మంది రక్తదాతలు ఉన్నట్లయితే రక్తదాన శిబిరాలను వారి యొక్క గణేష్ మండపం వద్దనే ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలను వారి యొక్క యువజన సంఘాల పేరు మీద ఇవ్వడానికి కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలనుకునే గణేష్ మండపాల నిర్వాహకులు 9492874006,88973 49872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.





# వర్క్ అడ్జస్ట్మెంట్ కేవలం ఎస్జీటీలకేనా.

ఉన్నత పాఠశాలలో లేని రూల్స్ ప్రాథమిక పాఠశాలలకు ఎందుకు.పిఎస్ హెచ్ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పిఎస్ హెచ్ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. పాఠశాలలో జరుగుతున్న వర్క్ అడ్జస్ట్మెంట్ అనేది కేవలం ప్రాథమిక పాఠశాలలపై ఒక కుట్రగా భావించవచ్చునా అని ప్రశ్నించారు.ఉన్నత పాఠశాలలో లేని రూల్స్ కేవలం మనకెందుకని వాపోయారు.ప్రతి సంవత్సరం ఉపాధ్యాయుల డిప్యూటేషన్ విషయంలో టెన్షన్ పడవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా ఉన్నత పాఠశాలలో 20 మంది విద్యార్థులు ఉన్నచోట పదిమంది ఉపాధ్యాయులు పని చేస్తు ఉన్నప్పుడు,ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులు ఉన్నచోట ఒకరు ప్రధానోపాధ్యాయులు, నలుగురు ఉపాధ్యాయులు ఉండకూడదా అని సూచించారు.ముఖ్యంగా విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తితో సంబంధం లేకుండా ఉన్నత పాఠశాలలో మాదిరిగా ఒక హెచ్ఎం,నాలుగు సబ్జెక్టులకు సంబందించి నలుగురు ఉపాధ్యాయులు స్థిరంగా ఉండేటట్లు చూడాలని డిమాండ్ చేశారు.

# డిపిఓ. ఎం పి ఓ. పంచాయతీ సెక్రెటరీ ల పై ప్రజావాణిలో ఫిర్యాదు..

ప్రజాగొంతుక//హత్నూర సెప్టెంబర్03//డిపిఓ, ఎంపీ ఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి అధికారులు కలిసి తన రేకుల షెడ్డు ను తొలగించినప్పటికీ పదేపదే నోటీసులు పంపిస్తూ మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారని సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనీ ప్రజావాణిలో హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మహమ్మద్ దస్తగిరి పాషా ఫిర్యాదు చేశారు. బుధవారం విలేకరుల ముందు తన గోడును వినిపించాడు. రెండుసార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వేధింపులకు మాత్రం గురి చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కోర్టు కేసు ఉన్నప్పటికీ ఎంపీఓ తన అధికారంతో తనను వేధిస్తున్నాడని ఆయన పేర్కొన్నాడు. సంగారెడ్డి అదనపు కలెక్టర్ ను కలిసి తమ గోడును వినిపియ్యగా. కోర్టు కేసులో డిపిఓ ఎంపీ ఓ పంచాయతీ సెక్రెటరీ వెళ్లరాదని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు. కోర్టు కేసులో అధికారులు జోక్యం చేసుకోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ తెలుపగా. మళ్లీ మంగళవారం అధికారులు తన స్థలం వద్దకు వచ్చి కొలతలు తీస్తూ మానసికంగా ఇబ్బందులు గురి చేస్తున్నానని బాధితులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎంపీఓ పంచా యతి సెక్రటరీ పై చర్యలు తీసుకొని తనకు తగు న్యాయం చేయాలని కోరారు.



# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా డాక్టర్ సూరం రాము

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 3 :హనుమకొండ జిల్లా రాజంపేట మండలం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శిగా డాక్టర్ సూరం రాము ఎన్నికైనట్లు మండల విద్యాశాఖ అధికారి గడ్డం బిక్షపతి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలలో పనిచేస్తున్న పీఈటీలు మరియు పీడీలు అందరు కలిసి రామోను ఏకగ్రీవంగా అనుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ బాయ్స్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జీ. పద్మ మరియు టిఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షులు బాసిరి బాపురావు జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో కారుణ్య నియామకాల్లో డిగ్రీ అర్హతతో గ్రేడ్-3 క్లర్క్ పోస్టులు



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 3/ కొత్తగూడెం : సింగరేణి సంస్థలో గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు కారుణ్య నియామకాల్లో భాగంగా పట్టభద్రులైన అభ్యర్థులకు గ్రేడ్-3 క్లర్క్ పోస్టులు ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో ఇటీవల జరిగిన 51వ నిర్మాణాత్మక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ ఈ నిర్ణయంపై ఆదేశాలు జారీ చేశారు. త్వరలో దీనిపై యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం మధ్య ద్వైపాక్షిక, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోనున్నారు. ఆ తర్వాత దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడనున్నాయి.కొత్త నిర్ణయం %-% ప్రయోజనాలు:గతంలో, టెక్నికల్ డిగ్రీలు (మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్), డిప్లొమా, ఐటీఐ కోర్సులు పూర్తి చేసిన వారికి మాత్రమే వారి విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు లభించేవి. అయితే ఇప్పుడు, టెక్నికల్ డిగ్రీ ఉన్న అభ్యర్థులు లేని పక్షంలో, సాధారణ డిగ్రీ అర్హత ఉన్న వారసులను కూడా గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు పరిగణలోకి తీసుకుంటారు.పరీక్షలో ఉత్తీర్ణత తప్పనిసరి:ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే డిగ్రీ అర్హత గల అభ్యర్థులు కంపెనీ నిర్వహించే ప్రత్యేక పరీక్షలో పాల్గొని ఉత్తీర్ణత సాధించాలి. పరీక్షలో పాస్ అయిన వారికే గ్రేడ్-3 క్లర్క్ పోస్టు లభిస్తుంది. ఒకవేళ పరీక్షలో ఉత్తీర్ణులు కాని పక్షంలో, వారికి కేటగిరీ-1 జనరల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం కల్పిస్తారు.ఈ నిర్ణయానికి నేపథ్యం ఏమిటంటే, ఈ ఏడాది జూన్ 27న జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం చేసిన ప్రతిపాదనకు స్పందించి యాజమాన్యం ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించిన తర్వాత, గని ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాల పట్ల సానుభూతితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎండీ బలరామ్ తెలిపారు. ఈ చర్య వల్ల మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు మరింత మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని ఆశిస్తున్నారు.

# జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి గిరిజన ఉద్యోగుల సంఘండిమాండ్



ప్రజా గొంతుక న్యూస్ సెప్టెంబర్ 3/ కొత్తగూడెం : సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 360 జూనియర్ అసిస్టెంట్ (గ్రేడ్-%××%) పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి భూక్యా కృష్ణమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వాంకుడోత్ శివ నేతృత్వంలో సింగరేణి సీఎండీకి ఒక వినతిపత్రం సమర్పించారు.సంఘం నాయకుల ప్రకారం, సింగరేణి (%బాజజూ%) మార్చి 23, 2024న సర్క్యులర్ నం: %జర్రాౖ/రాజు=/=%/2024/1371 ద్వారా 360 జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే, జనవరి 10, 2025న సర్క్యులర్ నం: %జర్రాౖ/రాజు=/=%/2025/32 ద్వారా ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కొత్త నోటిఫికేషన్‌లో పేర్కొన్న ఇతర పోస్టులు ఇప్పటికే భర్తీ చేయబడ్డాయి, కానీ జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ మాత్రం నిలిచిపోయింది.సంఘం నాయకులు మాట్లాడుతూ, ఈ పోస్టుల భర్తీ త్వరగా చేపట్టడం వల్ల కొత్తగా చేరిన అర్హులైన గిరిజన ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఓపెన్ కాంపిటీషన్‌తో పాటు 10 శాతం రిజర్వేషన్ కోటా ద్వారా పెద్ద సంఖ్యలో గిరిజన అభ్యర్థులు ఈ పోస్టులకు ఎంపికయ్యే అవకాశం ఉందని వారు వివరించారు. ఈ నియామక ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మందమర్రికి చెందిన అండర్ మేనేజర్ సుమన్, భూపాలపల్లికి చెందిన ధరావత్ రమేష్ సీఎండీ ని కలిసి వారి సమస్యలను తెలియజేశారు .

# కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 03 సెప్టెంబర్ 2025.నర్సంపేట నియోజకవర్గానికి చెందిన 245 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 45 లక్షల విలువైన చెక్కులను, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వైస్ చైర్మన్ హరిబాబు,పీఎసీఎస్ చైర్మన్ రమణా రెడ్డి, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 సెప్టెంబర్ 2025

## పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:03నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,తిరుమలగిరి సాగర్ మండలంలో,గోడుమడక గ్రామంలో బూడిద ధనమ్మ అనే మహిళ పంట పొలంలో పనిచేస్తుండగా పాము కాటుకి గురై మరణించింది ఆమె పార్థివదేహానికి పూలమాలతో నివాళు లర్పించి,కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి,ఆమె పిల్లలకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని ఆపన్న హస్తాన్ని అందించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు







## సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 03 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని 129 వ డివిజన్ సంజీవ్ గాంధీ నగర్ లో శ్రీసిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో నిత్యం పూజలు అందుకుంటున్న గణేష్ ని ప్రతిరోజు పూజలు అర్చనలు లక్ష్మీ కుంకుమార్చనలు గణపతి హెూమాలు వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి అభిషేకం,ఆంజనేయ స్వామి పూజ జరుపుకున్నారు. ఘనంగా అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు మందాటి నవీన్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఆదిత్య, సంతోష్ రెడ్డి, రణధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నారాయణరెడ్డి, రమేష్, సునీల్, వినయ్ వర్ధన్,తదితరులు పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూరారం సిఐ సురేష్ కృష్ణ, సిపిఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్ , స్థానిక కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తి వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## పర్మిషన్ లేని రక్తపరీక్ష కేంద్రాలు

ప్రజా గొంతుక న్యూస్ మధిర /ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణ కేంద్రంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న రక్తపరీక్ష కేంద్రాలు సుమారు 10 నుండి 15 వరకు ఉన్నాయి వీటిల్లో పర్మిషన్ ఉన్నవవెన్నీ లేనివెన్నీ ఎవరికీ తెలియదు అసలు ఇందులో పనిచేసేవాళ్లు నిజమైన ల్యాబ్ టెక్నీషియన్ లేనా వీరికి కనీస అర్హత ఉన్నదా లేదా తెలియని వైనం. ప్రస్తుత వర్షాకాలం సీజన్లో ప్రభలుతున్న విష జ్వరాల వల్ల నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలు వారికి దగ్గరలో గల గ్రామీణ వైద్యులను ఆశ్రయిస్తే వారు రక్త పరీక్ష కేంద్రాల వారు ఇచ్చే కమీషన్లకు ఆశపడి వారికి అనుకూలంగా ఉన్న రక్తపరీక్ష కేంద్రాల వద్దకు పంపి వారికి అవసరం ఉన్న లేకున్నా కాసులకు కక్కుర్తి పడి పేద ప్రజలను పలు రకాలుగా దోచుకుంటున్నారు. డబ్బులు పోయినా వీరికి అందింది నిజమైన వైద్యమేనా అంటే అది డౌటే. పర్మిషన్ లేని లేబుల్లో అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్స్ వలన మధిర మరియు చుట్టుపక్కల ప్రజలు నానా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్దామంటే అక్కడ వైద్యులు ఉండరు అక్కడ పనిచేసే స్టాఫ్ నరుసుల ద్వారా వైద్యం చేయించుకునే పరిస్థితి దాపురించింది అక్కడ సరైన రక్త పరీక్షలు అందుబాటులో ఉండవు. ఇక ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణ గురించి చెప్పనక్కర్లేదు. ఈ విషయంపై జిల్లా మరియు మండల వైద్య అధికారులు స్పందించి మధిరలో నడుస్తున్న ఈ మెడికల్ మాఫియాను అరికట్టి ఈ సీజనల్గా వచ్చే వ్యాధుల భారి నుండి తమను రక్షించ వలసిందిగా ప్రజలు కోరుచున్నారు.



## తాటికుంట రిజర్వాయర్ లో గల్లంతైన దంపతులు.

ప్రజాగొంతుక ప్రతినిధి(మల్దకల్) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. చేపల వేటకు వెళ్లిన దంపతులు గల్లంతవడంతో గ్రామంలో కలకలం రేగింది.మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో తాటికుంట గ్రామానికి చెందిన దుబ్బోనీబావి రాముడు (40), భార్య సంధ్య (35) ఇద్దరూ తాటికుంట రిజర్వాయర్ కు చేపల వేట కోసం వెళ్లారు. అయితే రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు ఆందోళనకు గురయ్యారు. స్థానికులు వెతికినా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో వెంటనే అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఇప్పటివరకు దంపతుల ఆచూకీ తెలియక పోవడం తో గ్రామంలో ఆందోళన నెలకొంది.ఇప్పటికే ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను సంఘటన స్థలాన్ని చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. దంపతులు గల్లంతవ్వడంతో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొంది.



## పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన..... మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:03నల్లగొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలంరామడుగు గ్రామ పంచాయతీలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తండ్రి మందడి అంజిరెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి,నివాళులు అర్పించిన మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారితో పాటు అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, నిమ్మల లక్ష్మారెడ్డి, కోటిరెడ్డి, జూపల్లి శ్రీనివాసులు, నకిరేకంటి సైదులు మాదిగ, చెరుపల్లి ముత్యాలు, చవ్వాకుల రాజు, ఓట్టికోటి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్ నాయక్,సైదిరెడ్డి, బిక్షం రెడ్డి, యాదయ్య, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గుర్రంపోడు లో బిఆర్ఎస్ శ్రేణుల ఆందోళన..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూ రి యా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని బీ ఆర్ ఎస్ శ్రే నులు గుర్రంపోడు లో ఆందోళన చేశారు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుపతిరావు ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో చేశారు సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను ఆ పార్టీ నాయకులు దహనం చేశారు దేవరకొండ -నల్గొండ ప్రధాన రహదారి పై రాకపోకలకు అంతరాయం కలిగింది సమాచారం తెలుసుకున్నా ఎస్సై మధు బి ఆర్ఎస్ శ్రేణులను పోలీస్ స్టేషన్కు తరలించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మేకల వెంకట్ రెడ్డి పామన గుండ్ల వెంకన్న కమల్ల రాములు సిరాజ్ గణేష్ నగేష్ చంటి యాదవ్ బచ్చన బోయిన శ్రీను గిరి యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మద్దెలబండకు వెళ్లే రోడ్డును మరమ్మత్తులు చేయండి సారూ

ప్రజా గొంతుక ప్రతినిధి (మల్దకల్)మల్దకల్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ నుండి మద్దెలబండ- ఆరగిద్ద గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయమై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని ఆరోపిస్తున్నారు. నిత్యం వందలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు వెడల్పు లేనందున రోడ్లు గుంతలు పడి తీవ్ర ఇబ్బందిగా మారిందని తెలిపారు. వర్షం పడితే కొన్ని చోట్ల నీరు ఆగి వాహనదారులకు ఇబ్బందిగా మారింది దీంతో ప్రమాదాలు జరిగి పలువురు గాయపడుతున్నారు. రోడ్డు వెడల్పు లేనందున ఇరుకుగా ఉన్న రోడ్డుపై ఎదురెదురుగా వాహనాలు వస్తే వాహనదారులు ఇబ్బందులు పడాల్సివస్తున్నది. గద్వాల నియోజకవర్గంలోని రోడ్లలో ఈ రోడ్డు వేసిన రోజు నుండి నేటి వరకు ఎలాంటి మరమ్మత్తులు లేనందున వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు మద్దెల బండ ఆరగిద్ద రోడ్డుపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు వెడల్పు తో పాటు మరమ్మత్తు పనులు చేయించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.






## వితంతువుల, వికలాంగుల సభను విజయవంతం చేద్దాం...ఎర్ర గణేష్ మాదిగ

ఈనెల 8న కందుకూరు మండల కేంద్రంలో బహిరంగ సభ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గంగారం గ్రామంలో.. మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ సెప్టెంబర్ 8 తేదీ కందుకూరు మండలానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుంది వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచాలని డిమాండ్ వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల. గీత కార్మికులు .బీడీ కార్మికులు. చేనేత పెన్షన్లన్నీ 2000 రూపాయల నుండి 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ మహేశ్వర నియోజకవర్గ సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులను వృద్ధులను వితంతులను అందర్నీ పెద్ద ఎత్తున తరలించి విధవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ శాఖ అధ్యక్షులు రాయికుంట గణేష్ మాదిగ ఉపాధ్యక్షులు ఆదిరాల భారత్ మాదిగ యాదమ్మ, వెంకటమ్మ, నరసమ్మ, సుశీల, పద్మ, తదితరులు పాల్గొన్నారు




## వైద్యులు లేక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలు

పట్టించుకోని అధికారులు... ప్రజలకు ఆశ కలిగించి తిరిగి నిరాశ చూపడం ఎందుకు? నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల దుస్థితి %-% వైద్యులు లేని ఆసుపత్రి, ఇబ్బందులు పడుతున్న ప్రజలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, బాలాపూర్ మండలం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ ప్రభుత్వ హెూమియో వైద్యశాల గత మూడు నెలలుగా వైద్యులే లేని శూన్యావస్థలో ఉంది.ప్రతిరోజూ 80%-%100 మంది వరకు రోగులు ఈ ఆసుపత్రికి చేరుకుంటున్నా, వారికి చికిత్స అందించే హెూమియోపతి వైద్యులు అందుబాటులో లేరు.అదనంగా, మందులు ఇవ్వాల్సిన మెడిసినిస్ట్ సిబ్బంది కూడా తరచూ గైర్హాజరు అవ్వడం వల్ల, ప్రభుత్వ వైద్యసేవల కోసం ఆశపడి వచ్చే ప్రజలు తిరిగి నిరాశతో వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజలు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు %-%“డాక్టర్లు లేని ఆసుపత్రి ప్రజలకు ఏమి ఉపయోగం?ప్రజలకు ఆశ కలిగించి, తిరిగి నిరాశపరచడం ఎందుకు?”డిమాండ్లుఖాళీగా ఉన్న వైద్యుల పదవులను తక్షణమే భర్తీ చేయాలి.మెడిసినిస్ట్ సిబ్బంది క్రమబద్ధంగా హాజరు అవ్వేలా చర్యలు తీసుకోవాలి.ఆసుపత్రిని పూర్తిస్థాయిలో సిబ్బందితో నింపి, ప్రజలకు సరైన వైద్యసేవలు అందేలా చూడాలి.ఇంత దారుణమైన నిర్లక్ష్యం కొనసాగితే, ప్రజలు ఆందోళనకు దిగక తప్పదు.అధికారులు కళ్ళు తెరచి వెంటనే చర్యలు తీసుకోవాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రెండు రోజుల్లో యూరియా అందుబాటులోకి

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా బుధవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ హైదరాబాదు నుండి ఫోన్లో మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో ఎరువులు పంపిణీ జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని లక్షెట్టిపేట్ ఐబీ గెస్ట్ హౌస్ వద్ద దండెపల్లి, హాజీపూర్, లక్షెట్టిపేట్ మండలాల రైతుల సమావేశంలో హైదరాబాద్ నుంచి వీడియో కాల్ లో మాట్లాడుతూసంబంధిత మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ లతో మాట్లాడి 400 టన్నుల ఎరువులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. 8,800 బస్తాలలో నాలుగు వేల బస్తాలు దండేపల్లి మండలానికి, మూడు వేలు , లక్షెట్టిపేట్ మండలానికి1200, హాజీపూర్ మండలానికి 500 బస్తాలు మంచిర్యాల, నస్పూర్ మండలాలకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 9,10 తేదీల లోపు పూర్తి కోట 72 వేల బస్తాలు సరఫరా అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎరువుల కోసం ఆందోళన చెంది భారీ క్యూలై న్ లో నిలుచుని ఇబ్బంది పడవద్దని కోరారు. గ్రామానికి ఎరువులు తీసుకువచ్చి రైతులకు ఇంటి సమీపంలో నే పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎరువులు అందక ఎకరం పంటకు నష్టం జరిగినా నాదే బాధ్యత అని స్పష్టం చేశారు. రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు. వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు పరిహారం అక్టోబర్ మాసం ముగింపు లోపు ఇప్పిస్తానని ప్రేమ్ సాగర్ రావు భరోసా ఇచ్చారు. పంట నష్టం సర్వే జరిగితే తప్ప కేంద్రం పరిహారం విడుదల చేయదని అన్నారు. నీరు ఇంకిపోయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర అధికార యంత్రాంగం పంటలు, రహదారులు ఇతర ప్రకృతి నష్టాన్ని పర్యటనలో అంచనా వేస్తారని తెలిపారు. 20 యేండ్లు అధికారం అనుభవించిన వ్యక్తి రైతులకు ఏమి మేలు చేశాడని ప్రశ్నించారు. వరద నష్టం ఇవ్వడం లేదని కపట ప్రేమ ఒలకపోసే నాయకునికి పంట నష్టం ఎప్పుడు, ఎలా వస్తుందో తెలియకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవాచేశారు. నన్ను నమ్మిన రైతులు, ప్రజానీకానికి ఎలాంటి కష్టాలు రానివ్వనని పునరుద్ఘాటించారు. పూటకో మాట మాట్లాడనని చెప్పింది చేసి తీరుతానని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండలాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే( దర్శి) వెంకటేశ్వర్లు మృతి బాధాకరం



తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి - వీరారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామ వాస్తవ్యులు దర్శి వెంకటేశ్వర్లు (70) ( రైల్వే వెంకటేశ్వర్లు) రైల్వే డిపార్ట్మెంట్ నందు లైన్మేన్ గా పనిచేసి రిటైర్మెంట్ పొందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున మృతిచెందగా వారి మృతదేహానికి నివాళులర్పించి వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి - వీరారెడ్డి ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి వార్డు మెంబర్ సంపత్ చెరువు సొసైటీ చైర్మన్ దర్శి నాగయ్య కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు అందజేత

## అన్నదాన పోషకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు రాణి దంపతులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఆర్యవైశ్య సంఘం చౌటుప్పల గణేష్ నవరాత్రుల సందర్భంగా 8వ రోజు ఆర్యవైశ్య కమిటీ సహకారంతో అన్నదాన కార్యక్రమం జరగడం అయినది. ఇలాంటి అన్నదాన కార్యక్రమానికి అన్నదాన పోషకులు కాంసెట్ వెంకటేశ్వర్లు రాణి దంపతులచే నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅద్దులు మంచికంటి భాస్కర్ సోమవారం సత్తయ్య కామిశెట్టి చంద్రశేఖర్ తడకమళ్ళ శ్రీనివాస్ కంశెట్టి బ్రదర్ రాఘవేంద్ర క్లాత్ వీరు విగ్రహాదాత శోభన్ బాబు రమేష్ సుధాకర్ శ్రీనివాస్ రమేషా సింగిడికొండ వెంకన్న సింగిడికొండ శీను నీల రమేష్ వీరమ్మ మరి శ్రీనివాస్ అలాగే మహిళలు కామిశెట్టి శ్రీదేవి సుష్మ రాణి రమాదేవి సింగిరి కొండ శైలజ చింతల దామోదర్ రెడ్డి నరసింహ ఉడుగు రమేష్ చందగల సతీష్ పూడుకు శ్రీనివాస్ మంచి కంటి రమేష్ మొదలగురు పాల్గొన్నారు.

# ఈనాడు రిపోర్టర్ మైసయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి



వలిగొండ సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక వలిగొండ మండల ఈనాడు రిపోర్టర్ మైసయ్యకు ఇటీవల గుండె సంబంధిత సస్త్రచికిత్సఅయినందున బుధవారం వలిగొండలో ఆయన నివాసానికి వచ్చి పరామర్శించిన.భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించిన వారిలో వలిగొండ మాజీ జడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్. బిఆర్ఎస్.మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి వలిగొండ మాజీ సర్పంచ్ పలుసం రమేష్ సురకంటి వెంకట్రెడ్డి పడమటి మమత మహమ్మద్ అప్రోచ్ తదితరులు పాల్గొన్నారు

# ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ముఖ్య అతిథిగా 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ యెలగం లీలావతి సత్యనారాయణ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):





కోత్తవాడలో పాత కూరగాయల మార్కెట్ దగ్గర ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిర్వహిస్తున్నా గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కూమరస్వామి మరియు 23వ డివిజన్ మాజి కార్పొరెటర్,మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ యెలుగం లీలావతి సత్యనారాయణ పాల్గొని అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు భక్తులు భారీ ఎత్తున పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్స్ వారు తదితరులు పాల్గొన్నారు.




# పేద ఆర్యవైశ్య వృద్ధులకు నిత్యవసర సరుకుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: ప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవర్చుకోవాలనివాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి అన్నారు. కే సి గుప్తా జయంతి వాసవి వారోత్సవాల లో భాగంగా మూడో రోజు నీరు పేద ఆర్య వైశ్యులు ఐదుగురికి వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను బుధవారం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ఆర్ సి తోణుకునూరి సంతోష్, మిర్యాల సుధాకర్, డిస్టిక్ ఇంచార్జ్ గో సేవ మిట్టపల్లి రమేష్ సీఎంఆర్ డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ కలకోట లక్ష్మయ్య, జెర్సీ బుద్ధ శ్రీనివాస్, చల్లా లక్ష్మయ్య, ప్రెసిడెంట్ మంచాల శ్రీనివాస్, ఓరుగంటి సంతోష్, ట్రెజరర్ లకుమారపు పద్మజ , మహిళలు పాల్గొన్నారు



# అన్నదాన కార్యక్రమంలో హాజరైన సీఐనర్సింహారాజు

కూకట్పల్లి సెప్టెంబర్ 03 ( ప్రజా గొంతుక )కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ హెచ్.ఎ.ల్ టౌన్షిప్ లో హెచ్.ఎ.ల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ముఖ్య అతిధిగా విచ్చేసి వినాయకుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిశ్రమ కార్మికులు, అధికారులు, కాంట్రాక్టు వర్కర్స్, క్యాసువల్ కార్మికులు, అప్రెంటీస్ కార్మికులతో పాటు హెచ్.ఎ.ల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామ్ మోహనరావు, డీజీమ్ హెచ్.ఆర్ సూరకుమార్ రౌట్, సీఎం హెచ్.ఆర్ ప్రహ్లాద్, కామ్ మెంబెర్స్, గుర్తింపు యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్, కర్క నాగరాజు, చందర్ రావు నాయక్ కోశాధికారి ప్రవీణ్ మహిళా నాయకులు భారతి, మంజుల, భాగ్య, జాహ్నవి, నీలవేణి, కూతడి కృష్ణా,నాగరాజు, బాబీ, రాంచందర్, జోగారావు, సత్యనారాయణ,రవి,సుధీర్, నాగార్జున,వెంకటేష్, వెంకటపతి, నవీన్, అనిల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు ఎరువు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..

వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇన్చార్జి తుమ్మరపల్లి రమేష్ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):రైతులకు ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైందని,రైతులు ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్న ఒక్క బస్తా యూరియా కూడా దొరకడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ఏడాది సరైన వానలు కురవక పంటలు సాగు చేయలేని రైతులు ఈ సరైన పంటలు పండించుకుందామని సకాలంలో నాట్లు వేసిన ప్రభుత్వం ఎరువులు సకాలంలో సరఫరా చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల గోస అర్థం చేసుకొని యూరియా సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతుకు ఒక యూరియా బస్తా కాకుండా వారికి సరిపడే విధంగా యూరియా బస్తాలు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# మండల స్థాయి భోదనాభ్యసన సామాగ్రి మేళా

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్







మండల పరిషత్ కార్యాలయం చౌటుప్పల(మం), యాదాద్రి భువనగిరి (జి) జెడ్పిఎచ్ఎస్ తంగడపల్లి ఆవరణంలో కమండల స్థాయి బోదనాభ్యసన సామగ్రి మేళా నిర్వహించడం జరిగింది.ఈ మేళా లో మండలం లోని ప్రతి పాఠశాల నుండి ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.ఉపాధ్యాయులు తమ బోధనలో వినూత్న పద్దతిలో అనేక ఉపకరణాలను తయారుచేసుకొని విద్యార్థులకు ఆసక్తి కరమైన, మనసుకు హత్తుకుపోయే రీతిలో టిఎల్ఎం ఉపయోగిస్తున్నారు.అలాంటి అనేక ఉపకరణాలను తమ తమ స్టాల్ లలో ప్రదర్శించడం జరిగింది. ప్రతి సందర్శకునికి తమ టిఎల్ఎం గురించి వివరించారు.అత్యుత్తమ బోధనోపకరణములను ప్రదర్శించిన వారిని ఎంపికచేసి,జిల్లాలో జరగబోయే టిఎల్ఏం మేళా కు పంపించడం జరుగుతుంది.మేళా ప్రారంభకులు, అతిథులు వి శేకర్ రెడ్డి ఆర్డిఓ చౌటుప్పల ఎంఆర్ఓ బి సందీప్ ఎంపిడిఒ,ఏసిపి మధుసూదన్ రెడ్డి,సి ఐ మన్మధ కుమార్,ఎ ఎమ్ సి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఏ ఎంసి వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,చింతల దామోదర్ రెడ్డి ఎ ఈ ఓ.గురువా రావ్ జాన్ అఫ్గాన్ ఏ ఎం ఓ మరియు కంప్లెక్సీజి హెడ్మాష్టర్స్ శివ కుమార్ దుర్గయ్య గిరిధర్ బాబు సత్యనారాయణ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులు, ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అన్ని అధునాతన పద్దతులు పరికరాలు, డిజిటల్ ఎ 1తో బోధన జరుగుతుందని. ప్రజలు వినియోగించుకోవాలని కోరడం జరిగింది. గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని కొనియాడడం జరిగిందిజరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 సెప్టెంబర్ 2025

# దోమల నివారణకు చేపట్టు చర్యలు





పరిసరాల పరిశుభ్రత-ప్రతి ఒక్కరి బాధ్యత వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకుబ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): వరంగల్ తూర్పు 41వ డివిజన్లో మలేరియా సిబ్బంది పలు ఏరియాలలో బ్లీచింగ్ చల్లి సానిటేషన్ చేశారు.41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఆదేశానుసారం యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ ఆధ్వర్యంలో మలేరియా సిబ్బందితో బ్లీచింగ్ చేయించి శానిటేషన్ చేయించి డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సౌందర్య,మైదం పుష్ప,మైదం సుదర్శన్ డివిజన్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలకొట్ల యాకూబ్ మాట్లాడుతూ...వరంగల్ జిల్లా వ్యాప్తంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు,మలేరియా డెంగ్యూ,చికెన్ గునియా,బోధ వ్యాధి మరియు మెదడువాపు వ్యాధి వచ్చే అవకాశం ఉన్నందున వాటి జాగ్రత్తల గురించి వివరించి.పరిసరాల పరిశుభ్రత-ప్రతి ఒక్కరి బాధ్యత సమిష్టిగా దోమల నిర్మూలన కృషి చేద్దాం-మలేరియా వారిని తరిమికొడదాం అని 41వ డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా లక్షణాలను వివరించారు.డెంగ్యూ:1. డెంగ్యూ వ్యాధి " ఎడిస్ ఈజిప్ట్" (టైగర్ దోమలు) అనే దోమలు కుట్టడం వలన ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుంది2. ఈ దోమలు మన ఇంటి పరిసరాలలో ఉన్న టైర్లు,పూల కుండీలు,పడేసిన కొబ్బరి బోండాలు,ఎయిర్ కూలర్లు,వాడిన ప్లాస్టిక్ కప్పులు మొ? నీటి నిల్వలలో మరియు చిన్న చిన్న నీటి నిల్వలలో గుడ్లు పెట్టి పెరుగుతాయి.లక్షణాలు:1. అకస్మాత్తుగా తీవ్రమైన జ్వరం రావడం,తలనొప్పి,కళ్ళ వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి,కండరాలు,కీళ్ళనొప్పులు,ఆకలి మందగించడం,వికారం,వాంతులు మొదలగు లక్షణాలు ఉండును.2. శరీరంపై ఎరుపు రంగులో దద్దుర్లు రావడం గమనించిన వెంటనే సమీప ఆసుపత్రిలో చికిత్స తీసుకోవాలి లేనిచే అపస్మారక స్థితిలోకి వెళ్లి మరణాలు సంబవిస్తాయి.చికున్ గున్యా:1. చికున్ గున్యా వ్యాధి కూడా పైన తెలుపబడిన "ఎడిస్ ఈజిప్ట్ (టైగర్ దోమలు) అనే దోమలు కుట్టడం వలన ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందుతుంది.2. అకస్మాత్తుగా వచ్చే జ్వరం,తలనొప్పి,వాంతులు,విపరీతమైన కీళ్ళు,కండరాల నొప్పులు,కీళ్ళ వాపులు ఉంటాయి.3. ఈ వ్యాధి దీర్ఘకాలికంగా విపరీతమైన నొప్పులు ఉండుట వలన ఎక్కువ పనిదినాలను నష్టపోవలసి వస్తుంది.మలేరియా:1. మలేరియా వ్యాధి అనేది అనాఫిలిస్ ఆడదోమల ద్వారా మానవ శరీరంలోనికి ప్లాస్మోడియం పరాన్నజీవులు ప్రవేసించడం ద్వారా సంబంధించే ప్రాణాంతక వ్యాధి.ఈ వ్యాధికి పూర్తి స్థాయిలో చికిత్స అందుబాటులో ఉంది.లక్షణాలు:1. మలేరియాచే బాధ పడుచున్న రోగిని కుట్టిన దోమ ఆరోగ్యవంతున్ని కుట్టిన 7 నుండి 14 రోజులలో ఈ క్రింది లక్షణాలు కనబడుతాయి.2. జ్వరం,చలి,వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం,తలనొప్పి,రోజు విడిచి రోజు జ్వరం రావడం తీవ్రమైన చెమటలు వచ్చి వెంటనే జ్వరం తగ్గిపోవడం జరుగుతుంది.పరీక్షలు-చికిత్స:1. పై లక్షణాలు ఉన్నచో వెంటనే ఆరోగ్య కార్యకర్త వద్ద,సమీప ఆరోగ్య ఉపకేంద్రం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,కమ్యూనిటి హాస్పిటల్,జిల్లా ఆసుపత్రులవద్ద రక్త పరీక్ష ఆర్.డి.టి.పరీక్షలు చేయించుకొని సరియైన చికిత్స పొందాలి.దోమల నివారణకు చేపట్టు చర్యలు:1. నీరు వారం రోజులు నిల్వ ఉన్నచో దోమలు వృద్ధి చెందుతాయి.ప్రతి ఒక్కరు తమ ఇంటి చు ట్టు ప్రక్కల ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూడాలి.2. నిలువ ఉన్న నీటిలో కిరసనాయిల్ లేదా వాడిన అయిల్ గాని(వేస్ట్ అయిల్)చల్ల వలెను.3. మోరీలలో కాల్వలలో చెత్త వేయరాదు.4. మురుగు నీరు ఎప్పుడు వారే విధంగా చర్యలు తీసుకోవాలి.5. ప్రతి శుక్రవారము డ్రైడే(పొడి దినము)పాటించి నీటి నిలువలు అన్నింటిని శుభ్రపరిచి,ఆరబెట్టి తిరిగి నింపుకోవాలి.6. కుళాయి,బోరింగ్ ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చేయాలి.ముఖ్యంగా మిషన్ భగీరథ నీటి సరఫరాలో భాగంగా ఏర్పడిన లీకేజీలు మరియు గుంటలను సంబంధిత అధికారుల సమన్వయంతో అరికట్టాలి.7. ఓవర్హెడ్ ట్యాంకులపై మూతలు ఉంచాలి.8. సెప్టిక్ ట్యాంక్ గాలి గొట్టానికి మెష్ ఏర్పాటు చేసుకోవాలి.9. ఇంట్లో ఇంటి చుట్టూ పనికి రాని పాత కూలర్లు పాతటైర్లు,డ్రమ్ములు,రోళ్లు,కొబ్బరి చిప్పలు,పగిలిన కుండలు,వాడి పారేసే పాత్రలు సీసాలు లేకుండా చూడాలి.దోమలు కుట్టకుండా చేద్దాం:1. కిటికీలకు,బయటి తలుపులకు దోమలు రాకుండా మెష్లు ఏర్పాటు చేసుకోవాలి.2. సాయంత్రం (చీకటి పడేముందు) తలుపులు,కిటికీలు మూసివేస్తే దోమలు ఇంట్లోకి రాకుండా నివారించవచ్చు.3. వ్యక్తిగత రక్షణకు దోమతెరలు,రిపలెంట్స్ వాడాలి.4. శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలి.5. నిద్రించెటప్పుడు దోమ తెరలు వాడాలి.నివారణ చర్యలు:1. పరిసరాల పరిశుభ్రత - ప్రతి ఒక్కరి భాధ్యత2. సమష్టిగా దోమల నిర్మూలనకు కృషి చేద్దాం-మలేరియా వ్యాధిని తరిమి కొడదాం.

# హస్తం పార్టీలోకి చేరిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:03:: దూల్మిట్ట న్యూస్::సిద్దిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, కొండాపూర్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, రైతుబంధు సమితి అధ్యక్షుడు, గ్రామ దేవాలయాల చైర్మన్ గడిపే వెంకటయ్య, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో, బి.ఆర్.ఎస్ పార్టీని వీడి పార్టీకి గుడ్ బై చెప్పి, కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తదనంతరం వారు మాట్లాడుతు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజలకు లేనిపోని మాటలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మరియు దూల్మిట్ట మండల ఉపాధ్యక్షులు మంద శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ మెంబర్ భీమగోని సాగర్ గౌడ్ మాట్లాడుతూ, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే పనికిరాని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్న సర్కార్ రేవంత్ సర్కార్ అని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, దూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిల్ గౌడ్, మాజీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పెరబోయిన రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్లూరి వంశీ, మాజీ కొమురవెల్లి డైరెక్టర్ పాలిత్య శ్రీనివాస్, హనుమతాండ సీనియర్ నాయకులు ఇస్లావత్ రమేష్, మరియు జిల్లా నాయకులు రాగుల శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లలిత మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం



పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 3) సూర్యాపేట: అన్నదానం మహాదానమని అన్నం పరబ్రహ్మ స్వరూపమని పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్ బకెట్ ఎదురు సందులో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పట్టణ పద్మశాలి యువజన సంఘం నాయకులు బాల్నె క్రాంతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కులాలకు మతాలకు అతీతంగా లంభోదరుని నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సుమారు 800 మందికి పైగా అన్నప్రసాద వితరణ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లమల్ల నరసింహ, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టకోల యుగంధర్, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ లు గండూరి పావని, గండూరి రమేష్,పట్టణ పద్మశాలి సంఘం కార్యదర్శి యలగందుల సుదర్శన్, దూలం నగేష్,ఏల్లె సత్యనారాయణ, కడారి భిక్షం, రాపోలు ఉపేందర్ కొంగరి ఉపేందర్, పున్న వెంకన్న, చిలువేరు నరసింహారావు, యెన్నం ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.



# పదకేళి అక్షర మయూరిలో కర్రోళ్ల విజయ్‌కుమార్ ప్రతిభ

ప్రజా గొంతుక ప్రతినిధి/ చేర్యాల/శాయంపేట సెప్టెంబర్ 3 :

చేర్యాల మండలంలో నిర్వహించిన శిక్షణా పరికరాల ప్రదర్శన టిఎల్ఎమ్ మేళా లో ముస్త్యాల నమూనా పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు కర్రోళ్ల విజయ్‌కుమార్ తన ప్రతిభను ప్రదర్శించారు. తెలుగు విభాగంలో జరిగిన 'పదకేళి అక్షర మయూరి' పోటీలో మొదటి బహుమతి సాధించి పాఠశాల గౌరవాన్ని నిలబెట్టారు.బహుమతిని సిద్దిపేట జిల్లా విద్యాధికారి, మండల విద్యా అధికారి చేతుల మీదుగా స్వీకరించారు.ఈ సందర్భంగా కర్రోళ్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఈ బహుమతి నా వ్యక్తిగత విజయమే కాదు, మా పాఠశాల విజయమని భావిస్తున్నాను. తెలుగు భాష అందాలను పిల్లలకు చేరువ చేయడం నా ప్రధాన లక్ష్యం. అక్షరమాలపై ఆసక్తి కలిగించడానికి నేను రూపొందించిన ఈ ఆట విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా ఉంది. భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలు చేసి, పిల్లల సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేస్తాను. ఉపాధ్యాయుడిగా విద్యార్థుల విజయం చూడటమే నాకు నిజమైన ఆనందం" అన్నారు.విజయ్‌కుమార్ ప్రతిభతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.



# డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

## ఎస్సై పరమేశ్వర్

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట సెప్టెంబర్ 3 :

హనుమకొండ జిల్లా మండల కేంద్రంలోని గర్ల్స్ హై స్కూల్ పాఠశాలలో డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన ఉండాలని ఎస్ఐ. పరమేశ్వర్ అన్నారు. మండల పరిధిలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు అవగాహన కల్పించారు.గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాల పట్ల తల్లిదండ్రులకు మీరు కూడా చెప్పాలని విద్యార్థులకు సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాము ఎదుర్కొంటున్న సమస్యలు గురించిమంత్రికి విన్నవించుకున్న డుబ్బుల కొలుపు కళాకారు



భీమారం సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6000 కుటుంబాలు డుబ్బుల కొలుపు వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెద్దెవార కొలుపు దుర్గమ్మ తల్లి కొలుపు చేయడంలో డుబ్బుల కొలుపు కళాకారుల ప్రాచీన కళ ప్రత్యేకత గాంచింది. ఉత్తర తెలంగాణ ప్రాంతానికే పరిమితమైన ఈ కల ఉమ్మడి రాష్ట్రం నేటి వరకు ప్రభుత్వాల ఆదరణ కరువై కళాకారుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు, పేదరికంలో జీవనం సాగిస్తున్నారు. అందువలన రాష్ట్ర కమిటీ సభ్యులైన బోయిరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు కి వారి సమస్యల గురించి వాటి పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి విన్నవించుకోవడం జరిగింది. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి వారి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో డుబ్బుల కొలుపు రాష్ట్ర ప్రచార కార్యదర్శి గిరుగుల పున్నం, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బాధ్యత తో నాణ్యతమైన విద్యను నేర్పించి ,కార్పొరేటు వ్యవస్థకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో జరిగిన మండల స్థాయి బోధనాబ్యాసనసామగ్రి(టి ఎల్ ఎం) మేళా కు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబించి మాట్లాడారు. మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలో ప్రాక్టికల్ గా విద్యను బోధించే పరికరాలను పరీక్షించారు, ఈ మేళా వల్ల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కూడా పోటీ తత్వం పెరిగి సత్ఫలితాలు వస్తాయన్నారు, పలువురు టీచర్లను అభినందించారు,ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,ఎం ఈ ఓ గురువరావు హెడ్ మాస్టర్ భార్గవి హర్షవర్ధన్ రెడ్డి (37) ప్రాథమిక పాఠశాల నుండి టీచర్లు పాల్గొన్నారు,

# ఈనెల 5న గణేష్ నిమజ్జనాన్ని నిర్వహించాలి



భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతుల కృపాకర్ ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 3)సూర్యాపేట: పట్టణంలో సెప్టెంబర్ 5వ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని నిర్వహించాలని భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతుల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగారాజు రుక్మారావు అన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో దాదాపు 450 విగ్రహాలు ఏర్పాటు చేశారని నవరాత్రుల పూజలు నాలుగో తారీకుతో ముగుస్తాయని, కాబట్టి 5వ తేదీన శుక్రవారం నాడు గణేష్ నిమజ్జన శోభాయాత్రను అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించి, సూర్యాపేట సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ లో విగ్రహాల నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ సహకారంతో 14 ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. కావున సూర్యాపేట పట్టణంలోని 48వార్డులలోని విగ్రహాలన్నీ సద్దల చెరువులో నిమజ్జనం చేయాలని కోరారు. వేదాంత భజన మందిరం మట్టి గణపతి పూజల ముగిసిన తర్వాత ఊరేగింపుగా పూల సెంటర్ వద్ద శోభాయాత్ర మొదలవుతుందని వారు తెలిపారు. శోభా యాత్ర కార్యక్రమంలో సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని చంద్రన్న కుంట,ముత్యాలమ్మ గుడి, కృష్ణ టాకీస్ ఏరియా ,సీతారాంపురం ఎన్టీఆర్ నగర్, బర్లపెంట బజార్ కు చెందిన విగ్రహాలని పిఎస్ఆర్ సెంటర్ తీసుకుని వచ్చి అక్కడ నుంచి పూల సెంటర్ మీదుగా కోర్టు చౌరస్తా మీదుగా సద్దల చెరువు వద్దకు తీసుకుని వచ్చి నిమజ్జనం చేయాలని తెలిపారు. కొత్త బస్టాండ్ ఏరియా కుడకుడ రోడ్డు, విద్యానగర్ ప్రాంతాలకు చెందిన వినాయక విగ్రహాలని ఎంజీ రోడ్డు గాంధీ విగ్రహం సెంటర్ నుంచి వాణిజ్య భవన్ రాఘవ ప్లాజా పిఎస్ఆర్ సెంటర్ , పూల సెంటర్ మీదుగా సద్ద చెరువు వద్దకు తీసుకొని రావాలని చెప్పారు. సెప్టెంబర్ ఏడవ తేదీన గ్రహణం ఉందని, గ్రహణ ముందు రోజు గానీ గ్రహణం రోజు గాని గణేశ్ విగ్రహాలకు పూజలు చేయడం మంచిది కాదని పేర్కొన్నారు. కాబట్టి అందరు కూడా ఐదవ తేదీన గణేష్ విగ్రహాల నిమజ్జనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు వీహెచ్ పి జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లమల్ల నరసింహ, సభ్యులు బైరు వెంకన్న, భువనగిరి సృజన్, దంతాల రాంబాబు, బైరు విజయ్ కృష్ణ, గందూరి రమేష్, చీకూరి కృష్ణ, కోడి లింగయ్య,మున్నా వెంకన్న, గుండా వెంకన్న, మహంకాళి సోమయ్య ,దాసరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పలుకు జగదాంబ పలుకు!



కాలేశ్వరం అవినీతికి కవితే సాక్ష్యం దోపిడి ఎజెండాగా గత పాలన బిఆర్ఎస్ ఆందోళనలు అవినీతిని కప్పిపుచ్చేందుకే! షాద్‌నగర్, సెప్టెంబర్ 3 (ప్రజా గొంతుక):“తెలంగాణ రాష్ట్రాన్ని సెంటిమెంట్ పేరుతో దోచుకున్నవాళ్లు%ూ% ఇప్పుడు అవినీతి కమ్ము చెక్కలాగా బహిర్గతమవుతోంది” అని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ %–%కేసీఆర్ కన్నకూతురు కవితే స్వయంగా “కాలేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగింది” అని చెబుతుంటే, బిఆర్ఎస్ నాయకులు భయంతో గజగజ వణుకుతున్నారని, అందుకే కవితను పార్టీ నుండి బహిష్కరించారని మండిపడ్డారు. “అవినీతిని ప్రశ్నిస్తే%ూ% దిష్టిబొమ్మలు దహనం చేయడం అంటే ఏమిటి? ఉల్టా చోర్ కొత్వాల్ దాటా కాదా?” అని ఎమ్మెల్యే శంకర్ ప్రశ్నించారు.గత పదేళ్లలో మిషన్ భగీరథ, కాకతీయ, కాలేశ్వరం ప్రాజెక్టులన్నీ కమీషన్ల మయమై పోయాయని, వేల కోట్ల రూపాయలు కేసీఆర్ కుటుంబం దండుకున్నారని ఆరోపించారు. “చేసిన పాపాలు ఊరికే పోవు%ూ% జస్టిస్ ఘోష్ నివేదిక స్పష్టంగా చెబుతోంది. దాంతో భయపడి కోర్టు ద్వారాలు తట్టడం బిఆర్ఎస్ దోపిడీకి నిదర్శనం” అని ఎమ్మెల్యే దుయ్యబట్టారు.“కన్నకూతురే ‘మీరు దొంగలు’ అంటుంటే%ూ% రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు కాల్చే అర్హత మీకుందా?” అని ప్రశ్నించిన శంకర్, అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేసీఆర్%–%హరీష్‌రావులు చట్టాల వెనుక దాక్కుంటున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణ సెంటిమెంట్‌ను లూటీకి వాడుకున్నారు“పదేళ్ల పాటు తెలంగాణ సెంటిమెంట్‌ను ముసుగుగా పెట్టుకుని దోపిడీ చేసిన పాలకులు%ూ% ఇప్పుడు మట్టికొట్టుకుని పోతున్నారు. ఇది వాళ్లు చేసుకున్న పాపమే” అని ఎమ్మెల్యే శంకర్ ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, నిజాంసాగర్ వంటి ప్రాజెక్టులు ఇంకా సజావుగా సాగునీరు ఇస్తుంటే%ూ% కేసీఆర్ కాలంలో కట్టిన కాలేశ్వరం మాత్రం మూడేళ్ల ముచ్చటగానే మిగిలిపోయిందని ఆయన తీవ్రంగా విమర్శించారు.“ప్రజల డబ్బులు దోచుకొని, ఇప్పుడు రోడ్లపై సిగ్గు లేకుండా ఆందోళనలు చేస్తున్నారంటే అవగాహన లేని సన్యాసుల్లా ఉన్నట్టే. మీ అవినీతి అక్రమాలు అన్నీ ఇన్ని కావు%ూ% దేవుడు కూడా క్షమించడని ప్రజలు గట్టిగా చెబుతున్నారు” అని శంకర్ ఫైర్ అయ్యారు.బిఆర్ఎస్ పతనం ఖాయం“ప్రజల డబ్బులపై బిఆర్ఎస్ పెట్టిన పన్నాగాలు%ూ% ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. జస్టిస్ ఘోష్ నివేదికలోని సత్యాలు ఎట్టకేలకు వెలుగులోకి వచ్చాయి. కేసీఆర్, హరీష్‌రావు చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం ప్రజలు అంగీకరించరు” అని ఎమ్మెల్యే శంకర్ ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, గూడ వీరేశం, కే. చెన్నయ్య, రఘునాయక్, మసూద్ ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, మల్లేష్, జాకారం చంద్రశేఖర్, మహమ్మద్ ఇబ్రహీం, సీతారాం, లింగారెడ్డి, గూడెం అశోక్, రాయికల్ శ్రీనివాస్, అంబటి ప్రభాకర్, ముబారక్ ఖాన్, సింగారం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# మహేశ్వరం గడ్డ సబితమ్మ అడ్డ

మహేశ్వరంలో బిజెపి పార్టీకి షాక్ ఇచ్చిన కార్యకర్తలుబిజెపి పార్టీకి షాక్ ఇచ్చి బిఆర్ఎస్ పార్టీలో చేరిన పెద్దపులినాగారం గ్రామ బిజెపి నాయకులు,కార్యకర్తలు.. బిజెపి నాయకులు,కార్యకర్తలను బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సబితా ఇంద్రారెడ్డి .. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ యువనాయకులు, కార్యకర్తలు 44 మంది పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగం యూత్ అధ్యక్షుడు మంచే పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జాయినింగ్ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# ఫోటో ఎక్స్పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలి...

మండల అధ్యక్షుడు నర్సాగౌడ్(ప్రజాగొంతుక పాపన్నపేట సెప్టెంబర్ 3)ఫోటో ఎక్స్ పోను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలని . ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నర్సా గౌడ్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు... బుధవారం నాడు మండల కేంద్రమైన పాపన్నపేటలో వన దుర్గ భవాని స్టూడియోలో స్థానిక ఎస్. ఐ శ్రీనివాస్ గౌడ్ . కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలాక్షప్ప, చేతుల మీదుగా హైదరాబాద్ ఫోటో ఎక్స్పో వాల్ పోస్టరు ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి హైదరాబాదులో సెప్టెంబర్ 19, 20 ,21 తేదీలలో టెక్నాలజీకి సంబంధించిన ట్రైనింగ్ తో పాటు అధునాతన టెక్నాలజీకి సంబంధించిన వివిధ కెమెరాలు పై డెమో ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ దేవిదాస్, మాజీ మండల కో ఆప్షన్ గౌస్, నాయకులు దుర్గేష్ ప్రవీణ్ తోపాటు ఫోటోగ్రాఫర్లు ఉమామహేశ్వర్ దాసరిశ్రీకాంత్. రాము తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకు లావాదేవి లపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ బ్యాంకు లావాదేవీలు జాగ్రత్తలు కొత్తగా వస్తున్న మార్పులు, సాంకేతికత, బ్యాంకులలోని సౌకర్యాలను, బ్యాంకులలోని వివిధ విభాగాలు, బ్యాంకులలోని జమా ఖర్చుల ఫారాలు నింపడం ,ఇతర సౌకర్యాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడానికి త్రినిటీ విద్యాసంస్థ యాక్సిస్ బ్యాంక్ సౌజన్యంతో యాక్సిస్ బ్యాంకు నందు వారి బ్యాంకు హెడ్ పై వివరాలను జాగ్రత్తగా వివరిస్తూ యూపీఐ ట్రాన్సాక్షన్ల లావాదేవీలలో జరిగే ఓటీపీలను వివరిస్తూ ఎట్టి పరిస్థితుల్లో 18 సంవత్సరాలు నిండని పిల్లలు ఫోన్లు వాడొద్దని తెలుపుతూ పై విషయాలు మీ అవగాహనకు మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ సిబ్బంది మరియు త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల ,త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీ బి కృష్ణారావు అధ్యాపకులు వెంకటేష్ , శ్రీహరి పాల్గొన్నారు

# బాలాపూర్ మహా గణపయ్య సేవలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సివి ఆనంద్,శ్రీరాములు



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బాలాపూర్ గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు,బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్,రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులందరితో కలిసి ఘనంగా సత్కరించి మహా ప్రసాదాన్ని అందించారు.అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆ మహా గణనాథుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,బిజెపి బడంగ్ పేట్ మరియు మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు,భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి సభ్యులు, మాజీ కార్పొరేటర్లు మరియు సంగ్ పరివార్ నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 సెప్టెంబర్ 2025

# అవినీతిపై మాట్లాడే అర్హత కమల్ రాజ్ కులేదు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ కమల్ రాజుకి భట్టిని విమర్శించే అర్హత ఉందా కెసిఆర్ కేటీఆర్ లకే భట్టి విక్రమార్క గురించి మాట్లాడే అర్హత లేదని ప్రజలు అనుకుంటుంటే, కమల్ రాజ్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది. కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ. కింద స్థాయి నుండి పై స్థాయి దాకా కెసిఆర్ కేటీఆర్, హరీష్ రావు వద్ద నుండి కిందిస్థాయి కమల్ రాజు వరకు కమిషన్ల మీద బతికిన చరిత్ర మీది.మీరు కమిషన్ల గురించి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని విమర్శించడం హాస్యాస్పదంగా ఉంది.పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు మధిర నియోజకవర్గంలో ఒక పని చేశామని చెప్పుకోవటానికి మీ దగ్గర ఏముంది. 600 కోట్లతో మొన్న శంకుస్థాపన చేశారు అంటున్నారు దుమ్ముగూడెం ప్రాజెక్టు శ్రీరామ ప్రాజెక్టు మేమే కట్టామంటున్నారు రాజశేఖర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో స్థలం సేకరిస్తే తరువాత పది సంవత్సరాలు పాలించిన మీరు దాని కాలువలు నిర్మించలేకపోయారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలలోనే నిధులు మంజూరు చేసి కాలువలను నిర్మించి పాలేరు వైరా చెరువుల్ని నీటితో నింపడం జరిగింది వైరా చెరువులో మిగులుగా ఉన్న నీరు వృధాగా పోకుండా వంగవీడు వద్ద ఎత్తిపోతల పథకం కట్టి మధిర ఎరుపాలెం మండలాలకు రైతులకు సాగునీరు అందించాలని చూస్తుంటే, రైతులు ఎక్కడ బాగుపడతారో అని మీ బిఆర్ఎస్ పార్టీ దురుద్దేశంతో భట్టి విక్రమార్క మీద నిందలు వేస్తున్నారు. నాటకాలు ఆడటం భట్టి విక్రమార్కకి చేతకాదు ఎలక్షన్ల ముందు దొంగ ఏడుపు ఏడుస్తూ నాకు సీట్ ఇచ్చారు కానీ డబ్బులేనంటున్నారు నేను గెలవనంటున్నారు అని ఏడుచుకుంటూ నాటకాలు ఆడినట్టు కాదు రాజకీయం అంటే. నీళ్లు ఇస్తాం నిధులు ఇస్తాం అని అనేక బూటకపు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారు. బోనకల్ మధిర మండల రైతులకు వ్యవసాయం కోసం జాలిమూడి ప్రాజెక్టును నిర్మిస్తే అది ఎక్కడ భట్టికి మంచి పేరు వస్తుందో అని కాలువలు తవ్వకుండా కుట్రలు చేసింది మీరు ప్రాజెక్టులు కట్టకపోగా కట్టిన ఒక్క ప్రాజెక్టు అవినీతిమయంగా ఉంది కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద మీరే అసెంబ్లీలో చర్చించండి అని మీరే కోరి, కమిషన్ వేసి అసెంబ్లీలో ప్రవేశ పెడుతుంటే మళ్ళీ మీరే ఏడుపులు మొదలుపెట్టారు మీరే సిబిఐ కి ఇవ్వమంటారు సిబిఐ కి ఇస్తే ఆపమని కోర్ట్ కి వెళ్తారు మీ నాయకుడి కూతురే బహిరంగంగా చెప్పింది లక్ష కోట్ల రూపాయల అవినీతి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిందని 6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చాలా వరకు అమలు చేయడం జరిగింది కానీ పది సంవత్సరాల్లో మీరేం చేశారు మీరు ఇచ్చిన వాగ్దానాలు చేశారు లక్ష రూపాయలు రైతుకు రుణమాఫీ చేయలేకపోయారు పది సంవత్సరాలు అధికారంలో ఉండి పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేకపోయారు ఆరోగ్యశ్రీ ఇవ్వలేకపోయారు, దళితులకు మూడెకరాలు ఇస్తానని పూటకపు వాగ్దానాలు చేసి అధికారం లోకి వచ్చిన వెంటనే వాగ్దానాలు తుంగలో తొక్కిన ఘనత మీ బిఆర్ఎస్ పార్టీది కాదా పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం దొంగల దోపిడీ చేసి రాష్ట్రాన్ని దోచుకుని తిన్నది. మధిర నియోజకవర్గాన్ని 10 సంవత్సరాల్లో మీరు చెయ్యని అభివృద్ధి కేవలం 18 నెలలలో అభివృద్ధి చేసిన ఘనత మల్లు భట్టి విక్రమార్క ది అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అనేది ఒక పెద్ద ప్రాజెక్టు పనులు జరిగేటప్పుడు కొద్దిగా ఇబ్బంది కలుగుతున్న మాట నిజమే కానీ పనులు పూర్తి అయిన తర్వాత మధిర పట్టణంలో దుర్గంధం అనేది కనిపించదు మీరు మిషన్ భగీరథ పైప్లైన్లు వేయటానికి తవ్వినప్పుడు ప్రజలు ఇబ్బంది పడలేదా మధిర ను నాశనం చేసినప్పుడు మీకు తెలియదా యూరియా ఇవ్వాల్సింది కేంద్రం దానికి కేంద్రాన్ని అడగటం మీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు చేతకాదు రాష్ట్ర ప్రభుత్వానికి రుద్దుతున్నారు సామాన్యులకు ఏది అవసరమో అది కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది పేదవాడికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి పేదవాళ్ళ ఆత్మగౌరవం నిలబెడుతుంది మీరు ఏమి చేయకుండా విమర్శించటం మీ తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు.ఈ సమావేశంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ నాయకులు పత్తిపరపు సంగయ్య ఆవుల శీను, దూదేకుల జానీ మొదలవారు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరీ చేపిస్తున్న ప్రభుత్వం

## వేతనాలనువెంటనేవిడుదలచేయాలి



సిఐటియు డిమాండ్, ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుగ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య%శీ% పనులతో ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడుతున్న పంచాయతీ కార్మికులతోవెట్టి చాకిరి చేయించుకుంటుందని సిఐటియు కార్మిక సంఘం నాయకులు మద్దాల ప్రభాకరరావు ప్రభుత్వాన్ని విమర్శించారు.
మండల కేంద్రమైన ఎర్రుపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపర్డెంట్ కు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి వేతనాలను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన మల్టీపర్పస్ విధాన%శీ% వలన కార్మికుల హక్కులను కాలరాసేదిగా ఉందన్నారు. గత రెండు నెలల నుంచి కార్మికుల వేతనాలు రావటం లేదని కార్మికుల కుటుంబ పోషణకు అప్పులు చేసి జీవనం కొనసాగించాల్సి వస్తుందని వెంటనే వేతనాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేతనాలు నెలవారి అందక కుటుంబాలు అవస్థలు పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో నిధులు రాక పారిశుద్ధ్య పనులు మరమ్మతులు చేయక గ్రామపంచాయతీ ప్రజల నుండి ఈసడింపులకు గురవుతున్నారని అన్నారు. పోరాటాలతోనే కనీస వేతనాలు ఉద్యోగ భద్రత వేతనాలు సాధించవచ్చని పిలుపునిచ్చారు. పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరరావు,కలపాల రవి పెద్దమల్ల శ్రీనివాస రావు దూదిగం శ్రీనివాసరావుగోపాల్ రావుబొక్క నాగేశ్వరరావు, బాజీ లాలు అనీల్ జమలయ్య తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుడు కి హెూమాలు.

చేయించినవారు శేషన్న గారి సత్యన్నా, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామంలో గణనాథుడికి సాంప్రదాయకంగా పళ్ళు పూలు గుండ్రాల పాశం కొబ్బరిటే కాయలు అలాగే ప్రత్యేక హెూమాలు.. స్వామివారికి చేయించినవారు శేషన్న గారి సత్యన్నా వాళ్ళ సతీమణి రామేశ్వరి అలాగే స్వయంభు శ్రీకృష్ణ స్వామి అర్చకులు పాండురంగయ్యలు ఈ పూజా కార్యక్రమంలో ఉన్నారు.



# సిబిఐ ఎంక్వయిరీ చేసి తక్షణమే శిక్షించాలి

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ తూర్పు చౌరస్తాలో విలేకరుల సమావేశంలో గ్రేటర్ వరంగల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ప్రెస్ మీట్ లో నిజా నిజాలు చెప్పినారు.హరీష్ రావు,సంతోష్ రావు,పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అవినీతిపరులని కవిత చెప్పినారు.తక్షణమే వీరు పై సిబిఐ ఎంక్వయిరీ వేసి నిజా నిజాలు బయటికి తీసి వీరిని తక్షణమే శిక్షించాలని వీరి అవినీతి సంపాదించిన డబ్బులు అన్ని ఆస్తులను రికవరీ చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఉపయోగించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.ఈ కార్యక్రమంలో పోలేపాక ప్రసాద్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కుమ్మరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ యూత్ సభ్యులకు విరాళం అందజేత.

డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వలిగొండ సెప్టెంబర్ 3 ప్రజా గొంతుకవలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో కెనరా బ్యాంకు దగ్గర గణేష్ యూత్ సభ్యులకు 5000 రూపాయలు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి.విరాళం అందజేశారు గణేష్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అనదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మరియు గణేష్ యూత్ సభ్యులు జాడ నవీన్ చిలకమర్రి శ్రీను రెబ్బాస్ నరేష్ బుర్ర శ్రీకర్ తుమ్మల మురళి నరసింహచారి సాయిబాబ బుర్ర మల్లేశం రాజు బత్తిని నాగేష్ తదితరులు పాల్గొన్నారు. యూత్ సభ్యులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.



# గణనాథుడు పూజ సందర్భంగా...

యువ నాయకులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు కౌసర్ బేగ్ గారికి సన్మానం. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో గణనాథుని పూజ సందర్భంగా.. యువ నాయకులు కౌసర్ బేగ్ గారిని సన్మానించి.. అలాగే గణనాథుని పూజ సంప్రదాయకంగా పళ్ళు పూలు గుండ్రాల పాశం కొబ్బరి టెంకాయలు గణనాథునికి సమర్పించి.. ఎల్లవేళలా గణనాథుని దీవెనలు అందరికీ ఉండాలని మనసారా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సత్య రెడ్డి, శ్రీనివాస్, రఘు, కురువ రాముడు, లక్ష్మణ్, గీతారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, మొదలగు వారు ఉన్నారు.



# నేడు కామారెడ్డి జిల్లాకు ముఖ్యమంత్రి రాక

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్ పత్రికా ప్రకటన కామారెడ్డి 03 సెప్టెంబర్ 2025.ఈనెల 4 వ తేదీ గురువారం నాడు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పర్యటించనున్న జిల్లాలోని వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్.తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ వద్ద ముఖ్యమంత్రి హెలిక్యాప్టర్ దిగేందుకు ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను పరిశీలించి ఇన్చార్జిలుగా చూసుకోవాలని ఆర్డీవో కామారెడ్డి మరియ తహసిల్దార్ తాడ్వాయి లకు సూచించారు.అనంతరం లింగంపేట్ మండలంలో లో దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు వంతెనను పరిశీలించి ముఖ్యమంత్రి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూడాలని, వరద వల్ల బ్రిడ్జి కి కలిగిన డామేజ్ ను గా చూపించేలా బాధ్యతలు చూసుకోవాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు. లింగంపేట్ మండలం బుడిగిడా గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి ముఖ్యమంత్రికి జిల్లాలో నష్టపోయిన పంటల వివరాలు తెలపాలని వ్యవసాయ అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కామరెడ్డి పట్టణంలోని జి ఆర్ కాలనీలో పర్యటించి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.కలెక్టరేట్ లో ముఖ్యమంత్రి నిర్వహించనున్న జిల్లా అధికారులతో వరదలపై సమీక్ష, ఫోటో ఎగ్జిబిషన్, ఏర్పాట్లను పరిశీలించి పరిశీలించి ముఖ్యమంత్రి కార్యక్రమం సాఫీగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి , జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్,ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, వ్యవసాయ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# హైద్రాబాద్ నగరం లో

మట్టి వినాయకుడు అందరిని చల్లగా చూడాలి. భీమ్ ఆర్మీ గట్టు మండల అధ్యక్షులు బల్గేర మోజెష్ గారు.. మట్టి వినాయకుడు అందరిని చల్లగా చూడాలని భీమ్ ఆర్మీ గట్టు మండల అధ్యక్షులు మోజెష్ గారు ఆకాంక్షించారు. మట్టి వినాయక చవితి సందర్భంగా నిన్న రాత్రి మంగళవారం నాడు వెంగళ రావు నగర్ కాలిని లోనీ యూత్ పిలుపు మేరకు నిమజానికి వెళ్లి సమయంలో వినాయకుడు దగ్గర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పాల్గొనడం జరిగింది..మీ....భీమ్ ఆర్మీ గట్టు మండల అధ్యక్షులు బల్గేర మోజెష్..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యూరియా కొరత లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట సెప్టెంబర్ 3 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మాందారి పేట జాతీయ రహదారిపై యూరియా కొరత లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ " కావాలయ్య యూరియా రావాలయ్య కేసీఆర్ "అని నినాదాలు చేస్తూ ధర్నా చేసి బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రైతులకు అన్ని విధాలుగా కష్టాలేనని రైతుల కష్టాలు తీర్చలేని ప్రభుత్వం దిపోవాలని డిమాండ్ చేశారు యూరియా కోసం రైతన్నలు తిప్పలు పడుతుంటే కాలేశ్వరంపై అసెంబ్లీలో చర్చలు పెట్టి కక్షపూరిత రాజకీయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని రాష్ట్ర సాధకుడు రైతు నాయకుడు కేసీఆర్ పై సిబిఐ కి విచారణ ఆదేశాలు జారీ చేయటం సిగ్గుచేటు అని అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ పై సిబిఐ విచారణను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని వర్షాల వల్ల వరదలు వచ్చి పంటలు మునిగిపోతుంటే రైతు ఇబ్బందుల్లో ఉంటే శాసనసభ నడిపించడం ఎందుకని రైతుల సమస్యలు తీర్చి యూరియా తెప్పించి యూరియా కొరత లేకుండా చేయాలని డిమాండ్ చేశారు అనంతరం మండల కేంద్రంలోని యూరియా సరఫరా కేంద్రాలను పరిశీలించారు రైతులతో మాట్లాడి ప్రతి ఒక్కరికి టోకెన్ ఇస్తూ యూరియా సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులకు ఫోన్ ద్వారా ఫోన్ చేసి అక్కడున్న సిబ్బందికి తెలియజేశారు రైతులకు యూరియా వెళ్లిన సమర్ధకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కేసీఆర్ కు క్షమాపణ చెప్పి సిబిఐ విచారణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండలం మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసిలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గోడ గడియారాలు ఇచ్చి ప్రజలను మచ్చిక చేసుకునే పనిలో ఉంది

బీజేపీ.... ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమైంది వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు హామీ ఏమైంది కౌలు రైతులకు ఇస్తా అన్న 15 వేలు హామీ ఏమైందిమహిళ పెళ్ళికి ఇస్తామన్న తులం బంగారం హామీ ఏమైంది దళిత బందు 12 లక్షల హామీ ఏమైంది వృద్ధులకు వికలాంగులకు పెంచుతానన్నా పెన్షన్ హామీ ఏమైందిరాజీవ్ యువ వికాసం పేరుతో అప్లికేషన్ తీసుకొని ఊసేత్తానే వైనంమధిర మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇంతవరకు ఎందుకు మొదలు పెట్టలేదు కాంగ్రెస్ పార్టీ రాష్టంలో అధికారంలోకి రావటంకోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వొచ్చి 18నెల్లలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా వంద రూపాయల గోడ గడియారాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పటానికి సిద్ధ ఉన్నారని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని తిరస్కరించాలని, భారతీయ జనతా పార్టీ తరుపున ప్రజలను కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శివరాజ్ సుమంత్ జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు కుంచం కృష్ణారావు పాపట్ల రమేష్ పాల్గొన్నారు.

# ఆగ్రోస్ ఎరువులు కొట్టు వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

## :సత్తుపల్లి సెప్టెంబర్ 3,ప్రజా గొంతుక :రైతులకు సరిపడ యూరిఆగ్రోస్ ఎరువులు కొట్టు వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం డిమాండ్.




రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు. ప్రతి రైతుకు సరిపడా యూరియా అందించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి.స్థానిక సత్తుపల్లి పట్టణ పరిధిలో గల పాత సెంటర్లో ఉన్న తెలంగాణ ఆగ్రోస్ ఎరువులు కొట్టు వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు, ఈ కార్యక్రమం సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కావాలనే రైతులకి ఇచ్చే యూరియాపై సబ్సిడీ ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని భావించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన కోటలో యూరియా అని అందించకపోవడం వల్ల కొరత వస్తుందని అన్నారు అంతేకాకుండా పంట చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు యూరియా మరియు పటాస్ కలిపి చల్లితేనే ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నప్పుడు యూరియా కొరత వల్ల పంట దిగుబడి కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని అన్నారు యూరియా కొరత వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి ప్రతి రైతుకు యూరియా అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది అన్నారు యూరియా కోసం రైతులు సొసైటీలో వద్ద పడి కాపులు కాయాల్సి వస్తుంది అన్నారు సుమారు వందకట్లు వస్తే 500 మంది రైతులు క్యూలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో తీసుకురావాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో, రైతు సంఘం నాయకులు మోరంపూడి పాండురంగారావు, రైతు సంఘం మండల అధ్యక్షులు మొరంపూడి వెంకట్రావు రైతు సంఘం జిల్లా నాయకులు మొరంపూడి వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు సర్వేశ్వరరావు, మహిళా సంఘం నాయకులు పాకలపాటి ఝాన్సీ, చల్లపల్లి వెంకటేశ్వరరావు, శ్రీహరి, కోటయ్య ,రాము, భాస్కర్, బాబు, మరియు తదితరులు పాల్గొన్నారు.



# గాగిల్లాపుర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:03:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపుర్ గ్రామంలో, బుధవారం నాడు, జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి, మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు ప్రతి ఇంటికి జీరో బిల్ కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, గ్రామాల్లో సిసి రోడ్లు, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మరియు సంబంధిత ఇతర అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు, అదేవిధంగా రాబోయే రోజుల్లో పింఛన్లను, మరియు అర్హులైన వారికి ఇండ్ల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన కనకచంద్రం, గ్రామశాఖ అధ్యక్షుడు బండి బాలయ్య, ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి భానుచందర్, కొడిదల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏలూరి భాస్కర్, మరియు మేక రాములు, కొడిదల బాబు, ఏలూరి మల్లయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రాణహిత- చేవెళ్లకు మళ్లీ కాంగ్రెస్ తో జీవం

రంగారెడ్డి జిల్లాకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం: కిచ్చెన్నకాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిని సిబిఐ తేల్చుతుందికల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామాను ప్రజలు పట్టించుకోరు: లక్ష్మారెడ్డి. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 03:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో.. మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మ్లాడుతూ....ప్రాణహిత – చేవెళ్లతో రంగారెడ్డి జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తలపెట్టిన ప్రాజెక్టును మాజీ సీఎం కేసీఆర్ నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విమర్శించారు.



దాన్ని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గారు హామీ ఇవ్వటం ఈ జిల్లా ప్రజలకు శుభవార్త అన్నారు. కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ.లక్ష కోట్లు దోచుకున్న కల్వకుంట్ల ఫ్యామిలీపై సీబీఐ ఎంక్వైరీకి రాష్ట్రప్రభుత్వం అనుమతిస్తే బిఆర్ఎస్ శ్రేణులకు వెన్నులో వణుకు పుడుతుందని కేఎల్ఆర్ ఎద్దేవా చేశారు.రంగారెడ్డి జిల్లాకు తాగు, సాగునీటి కోసం పోరాటం చేయాల్సిన మాజీమంత్రి, చేవెళ్ల చెల్లెమ్మ... ఈ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా రాజకీయ ధర్నాలు చేస్తూ.. పబ్బం గడుపుతున్నారని లక్ష్మారెడ్డి ఆరోపించారు.నాడు రంగారెడ్డి జిల్లా సాగునీటి కోసం అల్లాడినప్పుడు సొంత నిధులతో తాండూరు, వికారాబాద్ ప్రాంతాల్లో బోర్లు వేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు కూలినట్లే కల్వకుంట్ల ఫ్యామిలీ కుప్పకూలిపోయిందన్నారు కిచ్చెన్న. చిత్తశుద్ధితో సీబీఐ ఎంక్వైరీని ఎదుర్కొవాలని కేఎల్ఆర్ సూచించారు.రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్రప్రభుత్వమే కారణమన్నారు. రాష్ట్ర బీజేపీ కేంద్ర మంత్రులు ఇకనైనా మేల్కోని రైతులకు మేలు చేయాలని కిచ్చెన్నగారు కోరారు.

# ఈనెల 15న జరిగే ప్రజానాట్యమండలి మండల మహాసభను జయప్రదం చేయండి.

సత్తుపల్లి సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ :కళ కళ కోసం కాదు ప్రజల కోసం ఈనెల 15న జరిగే ప్రజానాట్యమండలి మండల మహాసభను జయప్రదం చేయండి. ఖండేసత్యం:సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు ఖండేసత్యం పెనుబల్లి మండలంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కళాకారుల సమావేశం మర్రి రజిని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కండే సత్యం మాట్లాడుతూ కళాకారులకు గుర్తింపు కార్డులు




పింఛన్ మరియు హక్కులు కాపాడుటం కొరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈనెల 15వ తేదీన పెనుబల్లి ప్రజానాట్యమండలి మండల మహాసభను జయప్రదం చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి ఉద్యమంలో కళాకారులు కీలక పాత్ర వహించారన్నారు జనంలో ఉండి జనానికి ఎప్పుడూ నిత్యం నూతనంగా విరజిల్లేది జానపదం అటువంటి మన జానపదుల ఓట నుండి జాలువారిన ప్రజా కళల్ని బ్రతికించుకుందాం ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శి సనందన్ రావు మాట్లాడుతూ అనేక తరాల నుండి వచ్చిన జానపద కళాకార వారసత్వాన్ని సగరువంగా సమూనోత్వంగా కొనసాగిస్తూ వన్నె తీసుకుని ప్రజా కళాలకు ఆధారన తగ్గుతుంటే ఎందరో కళాకారుల జీవితాలు పేదరికంలో మగ్గుతున్నారన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనల్ని పట్టించుకోవడం లేదన్నారు అందుకే మన సమస్యలపై ప్రశ్నించడం పోరాటం మన హక్కు ప్రజల చైతన్య పరచడం మన బాధ్యత భవిష్యత్ తరాలకు మహోన్నతమైన మన జానపద కళా సంపదను అందిద్దాం కళాకారులారా మనం కళాకారుల సమాజానికి ఎంతో సేవ చేస్తున్నప్పటికీ మనకు ఒక గుర్తింపు లేక పింఛను లేక తింటానికి తిండి లేక అనేక ఇబ్బందులకు పడుతున్న కళాకారులు ఎందరో ఉన్నారు వారందరి కోసం మన కళాకారుల హక్కుల పోరాటం కోసం మన ప్రజానాట్యమండలి పెనుబలి వారిచే కళాకారుల వేదిక కొత్తగూడెం రోడ్డులో తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో నిర్వహించబడును కావున కళాకారులందరూ మేధావులు అందరూ సహకరించి జయప్రదం చేయాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో:డివిజన్ బాధ్యులు మరియు మండల బాధ్యులు పరిగడుపు రాములు బల్లి అబ్రహం కృష్ణవేణి యశోద తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్

జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధిఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని యాదాద్రి భువనగిరి జిల్లాలోనిరామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయం తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగుడూరు ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 సెప్టెంబర్ 2025

# అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలి




ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): ఎంసిపిఐయు వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ మండల కార్యాలయం ముందు స్థానిక సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఎం సిపిఐ యు నగర కార్యదర్శి మాలోత్ సాగర్,నగర కార్యదర్శి వర్గ సభ్యులు చుంచు జగదీశ్వర్,ముక్కెర రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ....తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను కిలా వరంగల్ మండల పరిధిలో చాలా కుటుంబాలకు అమలు కావడం లేదని అన్నారు. అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బిల్లులు రావడం లేదన్నారు. ఖిలా వరంగల్ మండల పరిధిలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న నిరుపేద కుటుంబాలకు పట్టాలు రాక కరెంటు రోడ్లు డ్రైనేజీ సమస్య లతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో అకాల వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న గుడిసెలు నీట మునిగి లక్షలాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని కొన్ని ఇండ్లు కూలిపోయాయని తక్షణమే వారికి ఆర్థిక సాయం అందించాలని. వర్షానికి దెబ్బతిన్న రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను తక్షణమే మరమద్ చేసి ప్రజలను ఆదుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మండల ప్రాంతంలో యూరియా దొరకక రైతులు అనేక అవస్థలు పడుతున్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తక్షణమే యూరియా కొరతను అరికట్టాలని అధికారులకు ప్రభుత్వానికి హెచ్చరించారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు నగదు తులం బంగారం ఎక్కడ అమలు కావడం లేదని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఖిలా వరంగల్ మండల పరిధిలో స్థానిక సమస్యలను ఇందిరమ్మ ఇండ్లు పట్టాలు పెన్షన్స్ తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజులలో పెద్ద ఎత్తు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కు గణిపాక ఓదెలు అధ్యక్షత వహించగా మండల తహసీల్దార్ శ్రీకాంత్ కి సమస్యలతో కూడుకున్న వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఐతం నగేష్,ఎగ్గని మల్లికార్జున్,మాలి ప్రభాకర్,మంద రవి,మాలోత్ ప్రత్యూష,అడుప యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# కొత్తగూడెం ఏరియాను సందర్శించిన రైల్వేసీనియర్అధికారి

ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 3/ కొత్తగూడెం: దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ శ్రీమతి షిఫాలి కుమార్ (ఐ.ఆర్.టి.ఎస్) కొత్తగూడెం ఏరియాను సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆమెకు పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. సందర్శనలో భాగంగా, షిఫాలి కుమార్ ఆర్‌సీహెచ్‌ప మరియు జేవీఆర్ సీహెచ్‌పీల నుండి రైలు ద్వారా బొగ్గు రవాణా జరుగుతున్న తీరు గురించి జనరల్ మేనేజర్ షాలెం రాజును అడిగి తెలుసుకున్నారు. బొగ్గు రవాణా ప్రక్రియలో వస్తున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం షాలెం రాజుతో పాటు ఎస్‌ఓటూ జీఎం జి.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, ఆర్‌సీహెచ్‌పీ ఎస్‌ఈ (ఈ అండ్ ఎం) షైక్ కరీముల్లా, ఇతర రైల్వే మరియు సింగరేణి అధికారులు, సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్శన బొగ్గు రవాణాలో రైల్వే మరియు సింగరేణి సంస్థల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలి. లేకుంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తాం

: సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు: జాజిరి శ్రీనివాస్ : సత్తుపల్లి సెప్టెంబర్ 3, ప్రజా గొంతుక న్యూస్ :సత్తుపల్లి మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామం బోడు కాలనీ ఒకటవ వార్డులో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా బృందం దృష్టికి అనేక సమస్యలు వచ్చాయి. జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. ప్రజా సమస్యలను పాలకులు వెంటనేలి పరిష్కరించాలని లేకుంటే ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సత్తుపల్లి మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామం బోడు కాలనీ ఒకటవ వార్డులో సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేశారు. ఈ సందర్భంగా బృందం దృష్టికి అనేక సమస్యలు వచ్చాయి. జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. 11కె.వి లైన్ సత్తుపల్లి నుండి కాకర్లపల్లి ఎస్సీ కాలనీ మీదుగా ఈ లైను వెళ్ళటం వలన కాలనీవాసులకు ఇబ్బందిగా ఉన్నది. పేదలు స్లాబ్ఇల్లు కట్టుకోలేక పోతున్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు పిల్లర్ లెవెల్ వరకు వచ్చి స్లాబ్ అవడానికి వీలు లేకుండా ఉన్నాయి. లెవెన్ కె.వి లైన్ ను తొలగించి వేరే మార్గంలో వేయాలన్నారు. గత ఎన్టీఆర్ ప్రభుత్వ ఆయాయంలో ఇచ్చిన పెంకుటి ఇండ్లు కురుస్తున్నాయన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఇందిరమ్మ ఇండ్లు అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇస్తున్నారు అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలన్నారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, చేతివృత్తిదారులు గత 12 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని నేటికీ వారికి పింఛను ఇవ్వడం లేదన్నారు. గత ఎన్నికల సందర్భంగా పింఛన్లను 2000 నుండి 4 వేలకు. వికలాంగులకు 4000 నుండి 6,000 కు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న నేటికి ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. మహిళలకు 200500 వెంటనే అమలు చేయాలన్నారు. గ్రామంలో డ్రైనేజీలు, సిసి రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి, బెజవాడ లక్ష్మీనారాయణ, బండి శ్రీనివాసరావు, కోలా వీరయ్య, పోగొట్ల కృష్ణ, చిన్న ఇటుకల రాజరత్నం, సాదు అప్పారావు,కొలికపోగు నాగ శివ, హెచ్ వెంకటమ్మ, గొల్లమంద అరుణ దేవి, ఇటికాయల దుర్గమ్మ, కోలికపోగు వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.






# రాయికల్ లో ఉచిత పెయిన్ మేనేజ్మెంట్ శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్ శ్రీ హనుమాన్ దీక్ష పీఠం( వాల్గొండ) ఫౌండర్ డాక్టర్ ఆచార్య శశికాంత్ శర్మ, హెల్త్ టీం వారి ఆధ్వర్యంలో ఉచిత పెయిన్ మేనేజ్మెంట్ క్యాంప్, జగిత్యాల జిల్లా రాయికల్ పద్మశాలి సంఘం వారి సహకారంతో మన రాయికల్లోని మార్కండేయ మందిరంలో సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించుకుంటున్నాము. నడుం నొప్పి, మెడ నొప్పి ఒకపక్క కాలు లాగడం ఒకపక్క చేయి లాగడం మోకాళ్ళ నొప్పులు భుజం నొప్పి వంటి సమస్యలతో బాధపడుతున్న వారు, ఆ విధంగానే మహిళల సమస్యలకు ట్రీట్మెంట్ మరియు అవేర్నెస్ ఇవ్వడానికి భువనేశ్వరి మేడం పి ఆర్ ఆర్ టీ(యూఎస్ఏ) ( హైదరాబాద్), టీం వస్తున్నారు, ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు, ఉచిత క్యాంపుకు జాయిన్ కావాలనుకునేవారు 6 తేదీ లోపు 9949875037 నెంబర్కు మీ యొక్క పేరు మీయొక్క సమస్య వాట్సప్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోగలరని శ్రీ హనుమాన్ దీక్ష పీఠం ఫౌండర్ డాక్టర్ ఆచార్య శశికాంత్ శర్మ ఒక ప్రకటన లో తెలిపారు.



# వెంకటాపురం సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ :

ములుగు జిల్లా వెంకటాపురం వాజేడు పేరూరు మండల లో మీసేవ సెంటర్ల తనిఖీలలో భాగంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ బుధవారం వాజేడు, వెంకటాపురం (నూగూరు) మండలాల్లోని మీసేవ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగన్నాధపురం, పేరూరు, వాజేడు, ఆలుబాకా, పాత్రపురం, మోర్రివానిగూడెం కేంద్రాలను సందర్శించి మీసేవ సేవల అందుబాటు, రుసుము వసూలు విధానాన్ని పరిశీలించారు. అవసరమైన అన్ని సేవలను నిర్దేశిత ఈఎస్టీ గైడ్లైన్స్ ప్రకారం ఆపరేటర్లు అందించాలన్నారు. భూభారతి సహా అన్ని ఆన్లైన్ సేవలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచిం చారు. అదేవిధంగా ప్రతి మీసేవ కేంద్రంలో సిటిజెన్ చార్టర్, భూభారతి ఫ్లెక్సీలు, మీసేవ లోగో, తహసీల్దార్-ఈడీఎం పరిష్కారం కాల్ సెంటర్ల ఫోన్ నంబర్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు ఆధార్ సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో త్వరలోనే వాజేడు, వెంకటాపురం మండల కేంద్రాల్లో కొత్త ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కళ్యాణలక్ష్మి, మరణ ధృవపత్రాలు వంటి ముఖ్యమైన సేవలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, ప్రజల పట్ల సున్నితంగా ఉండి సమయానికి సేవలు అందించాలని ఆపరేటర్లను హెచ్చరించారు. “నిర్ణీత రుసుము కంటే అదనంగా వసూలు చేస్తే సంబంధిత మీసేవ సెంటర్లపై కఠిన చర్యలు తప్పవు.” అని దేవేందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్, మీసేవ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు చైతన్యం కల్పించండి. సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు,సత్తుపల్లి సెప్టెంబర్ 3,

ప్రజా గొంతుకు న్యూస్ : సత్తుపల్లి మండలం లోని , వేంసూర్ కేంద్రమైన,పల్లెలో ప్రజా సంఘాలు నిర్మించండి:మోరంపూడి పాండురంగారావు, సీపీఎం జిల్లా కమిటి. పల్లెలో ప్రజా సంఘాలు నిర్మించడంతోనే పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు చైతన్యం కల్పించడం సాధ్యం అవుతుందని సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగారావు బుదవారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలో మోరంపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సీపీఎం వేంసూరు గ్రామశాఖా సమావేశంలో కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ నాడు నియోజకవర్గ కేంద్రంగా తాలుకాగా విరాజిల్లిన వేంసూరు లో ఆర్టీసీ బస్ స్టాండ్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమని వేంసూరు ను పాలక వర్గాలు చిన్న చూపు చూడటం తగదని హెచ్చరించారు. పామాయిల్ రైతుల సౌకర్యార్థం వేంసూరులో కలెక్షన్ పాయింట్ ఏర్పాటు చేయాలని,పశువుల ఆసుపత్రిలో రెగ్యులర్ వైద్యుడు లేక నెలలు గడుస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని,ప్రభుత్వాసుపత్రిలో ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదని తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశం లో: గ్రామశాఖ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్,మండల కమిటి సభ్యులు దంకర శ్రీను,శాఖ సభ్యులు బేతిని నాగేశ్వరరావు,రాణీ రుద్రమ్మదేవి,బూరుగు శ్రీదేవి,బంకా యేసు,జి. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ టి లోన్ మంజూరు చేయమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య గారికి వినతిపత్రంఅందజేత

గండీడ్ సెప్టెంబర్ 3ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి గండీడ్ మండలానికి ఎల్ . టి లోన్ మంజూరు చెయ్యమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మా సత్యయ్య , మరియు భాస్కర్ సుబ్రహ్మణ్యం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సీఈఓ, పి.ప్రభాకర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జి ఎం గారిని ఉమ్మడి గండీడ్ మండల పి ఏ సి ఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీ నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అందుకు గాను వారు అనుకూలంగా స్పందించడం జరిగింది వారికి మా ఉమ్మడి గండీడ్ మండల పి ఏ సి ఎస్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మీలాద్-ఉన్-నబీ రోజున హాలియా మస్జిద్-ఎ-




మునవ్వరాలో రక్తదాన శిబిరం ఏర్పాటు.. రక్తదానం చేసి పవిత్ర కార్యక్రమాన్నివిజయవంతం చేయండినల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:03పవిత్రమైన మీలాద్–ఉన్–నబీ సందర్భంగా, శుక్రవారం, 05–09–2025, మస్జిద్–ఎ–మునవ్వరా, హాలియాలో జుమ్మా నమాజ్ అనంతరం రక్తదాన శిబిరంనిర్వహించబడుతుంది.మన హాలియా పట్టణసోదరులు దయచేసి అందరు పాల్గొని, రక్తదానం చేసి, ఈ పవిత్ర కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని మనవి."మీరు ఇచ్చే రక్తం, ఒకరికీ కొత్త జీవిత ఉదయాన్ని ఇస్తుంది.""ఒక ప్రాణాన్ని రక్షించడం అనేది మొత్తం మానవాళిని రక్షించినట్లే" (ఖుర్ఆన్ 5:32).జజాకల్లాహు ఖైరన్.



# స్థానిక సమరానికి సమయత్తం!

మా బలం మా కార్యకర్తలే.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యం.మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,మండల కో కన్వీనర్ గాదె మల్లేష్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం చెల్లాపూర్ గ్రామ బూత్ అధ్యక్షులు 124,125 రామకృష్ణ,ప్రభు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలతో మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,మండల కో కన్వీనర్ గాదె మల్లేష్ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విదివిధానాల గురించి రాంనగర్ టీసీ కీ సంబంధించిన ఎన్నికల కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,సీనియర్ నాయకులు చంద్ర లింగం మాట్లాడుతూ.. నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన అభివృద్ధి పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి ఉచిత బియ్యం పంపిణీ,ప్రతి సంవత్సరం సాగు కొరకు వ్యవసాయానికి ప్రతి రైతు కుటుంబానికి 6000/–ల రూపాయలు,ఉజ్వల గ్యాస్ కింద ఉచిత సిలిండర్లు,స్వచ్ఛ సౌచ్చలయాలు,ఉపాధి హామీ పథకం,డంపింగ్ యార్డులు, వీధిలైట్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు బీజేపీని గెలిపిస్తుందని అన్నారు. ప్రజలు గత ప్రభుత్వాలు చేసిన నాయవంచనను తిప్పికొట్టి బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 మోసపూరిత హామీలు నెరవేర్చనందున ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షులు కొండా అంజి,యువ నాయకులు రాంనగర్ రమేష్,శక్తి కేంద్ర ఇన్చార్జి పర్వతపురం కృష్ణయ్య,పుట్టపటి చెన్నయ్య, ఆంజనేయులు,బుర్కా బాబు, నరేష్,శ్రీను,బురకొండ యాదమ్మ, బుర్కా వెంకటయ్య,పోషయ్య, బుర్కా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం గ్రామశాఖ, ఆధ్వర్యంలో, ధర్నాలో పాల్గొని, కార్యదర్శికు వినతిపత్రం అందించిన,మల్లూరి చంద్రశేఖర్

: సత్తుపల్లి సెప్టెంబర్ 3, ప్రజా గొంతుక న్యూస్ :రేషన్ కోసం కిలోమీటరు వెళ్లాలా. పారిశుధ్య సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఎం ధర్నా.కార్యదర్శి కి వినతి. ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల పాత మర్లపాడుకు చెందిన, కందుకూరు రోడ్డులో గల దళితవాడ కు చెందిన పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం అందని ద్రాక్షగా మారిన దుస్థితి ఏర్పడిందనీ రేషన్ కోసం



కిలోమీటరు దూరం వెళ్లాల్సి వస్తుందని,వృద్ధులు,వికలాంగులు అంతేసి దూరం వెళ్లలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని పాత ఊరు కేంద్రంగా రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుదవారం మర్లపాడు గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ధర్నా చేసి గ్రామపంచాయతీ కార్యదర్శి తిగుళ్ళ పుల్లారావు కు వినతిపత్రాన్ని ఇచ్చారు.అనంతరం గ్రామ శాఖ కార్యదర్శి దంకర శ్రీను మాట్లాడుతూ గ్రామంలో పేదలు శుభ అశుభ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి కమ్యూనిటీ భవనం నిర్మించాలని,సైడ్ డ్రైన్ లు పూడికలు తీయించాలని,బ్లీచింగ్, దోమలమందు పిచికారి చేయించాలని,ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రింగ్ సెంటర్ లో సీసీ కెమెరాలను పనిలో పెట్టాలని,వీధి కుక్కలను సంరక్షించే కేంద్రాలకు తరలించాలని,ఆటో కార్మికులు ఆటోలు నిలుపుకోవడానికి అడ్డ స్థలం,షెడ్డు ఏర్పాటు చేయాలని,గ్రామంలోని కురుమగూడెంలో,ఇతర వీధులలో వీధి దీపాలు వేయాలని,టి టైం తదితర ప్రదేశాల వద్ద రహదారిపై నిలుస్తున్న వర్షపు నీటిని తొలగించి హై లెవల్ వంతెన ఏర్పాటు చేయాలని,కందుకూరు రోడ్డులో గల దళితవాడ ప్రజల సౌకర్యార్థం నీటి బోరు వేయించాలని,అన్ని వీధులకు చెత్త ట్రాక్టర్ ను పంపాలని తమ పార్టీ గ్రామంలో నిర్వహించిన సర్వేలో తెలిసాయాని తక్షణమే స్పందించి అట్టి సమస్యలు పరిష్కారం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో: సీపీఎం కార్యకర్తలు సాధు శరత్ బాబు, బొందల యాకోబు,కావూరి భగత్ సింగ్,మల్లూరు వెంకటేశ్వరి, సిఐటియు అనుబంధ హమాలీ,ఆటో కార్మికులు సత్యనారాయణ,పుల్లయ్య,వాసాల ఆంజనేయులు,జయం వెంకటేశ్వరరావు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







# కాలనీ సమస్యల పరిష్కారానికై అనునిత్యం అధికారులతో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి నవీన్..

ప్రజా గొంతుక న్యూస్/బాచుపల్లి/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్...నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి క్రాంతి నగర్ కాలనీలో నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ఆ సమస్యలను పరిష్కరించడంలో నేనున్నానని ముందుకు వచ్చి కొలను హనుమంతు రెడ్డి ఆదేశానుసారము రాజిరెడ్డి సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తున్న ఒకటో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ఈ విషయమై ప్రజా గొంతుక రిపోర్టర్ సురేష్ కాలనీ ప్రజలతో మాట్లాడినప్పుడు గడిచిన పది సంవత్సరాలలో కనివిని ఎరుగని అభివృద్ధిని ఇప్పుడు చూస్తున్నామని సమస్యని పరిష్కరించడంలో చొరవ చూపిస్తున్నారని మేము ఈ అభివృద్ధికి కొలను హనుమంత్ రెడ్డి, రాజిరెడ్డి ,నవీన్ లకు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు



# మహిళల స్వావలంబన దిశగా స్టిచ్చింగ్ శిక్షణ సర్టిఫికెట్ల ప్రదానం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని స్వర్ణ జ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో, నా బర్డ్ సంస్థ ఆర్థిక సహకారంతో ఆగస్టు 14 నుండి సెప్టెంబర్ 3 వరకు 15 రోజులపాటు మహిళలకు స్కూల్ యూనిఫాం స్టిచ్చింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణలో ట్రైనర్లుగా జంగం సరళ దేవి, ఏలిశాల రజిత శిక్షణ అందించగా, ఎల్కుర్తి, క్యాతంపల్లి, సాయిపేట, నర్సింగరావుపల్లి, రామన్నగూడెం గ్రామాల నుండి 30 మంది మహిళలు పాల్గొన్నారు.శిక్షణ పూర్తయిన అనంతరం హనుమకొండ డి ఆర్ డి ఓ మీనా శ్రీను చేతుల మీదుగా సర్టిఫికెట్లు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు ఉపాధి అవకాశాలు పెంచుకునేలా ఇలాంటి శిక్షణలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపిఎం దేవానందం, ఏపిఎం క్రాంతి, సీసీ కవిత, ఎమ్మెస్ అధ్యక్షురాలు పవిత్ర, చంద్రకళ, అరుణ ఓబి లు పాల్గొని శిక్షణ పొందిన మహిళలను అభినందించారు.

# హరీష్ రావు ముమ్మాటికే కుట్ర దారుడే



బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ కవిత గారి మాటల్లో వాస్తవం ఉంది తెలంగాణ ఉద్యమకారుడు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 3 )కల్వకుంట కవిత బుధవారం రోజు చేసిన వాక్య లలో నిజం ఉంది కొన్ని వాస్తవాలు మాట్లాడింది 2009లో అప్పటి కూటమి అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు అప్పటి కూటమి అభ్యర్థిగా నిలబడ్డ ఎమ్మెల్సీ పోటీలో ఉన్నటువంటి అప్పటి టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రఘునందన్ రావు ఓడ కొట్టడానికి హరీష్ రావు కుట్రలు పొన్నడం జరిగింది, ఒక తెలంగాణ ఉద్యమకారుడుగా మేము కూడా టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగాము అప్పుడు కుట్ర పన్నింది వాస్తవమే ఎందుచేత అంటే కూటమి అధికారంలోకి వస్తే మంత్రి పదవులు రావు అని తెలుగు దేశము టిఆర్ఎస్ పార్టీలు సిపిఐ అన్ని కూటమిగా పోటీ చేశాయి కాబట్టి ఒకవేళ వాళ్లుగెలిస్తే మంత్రి పదవి రాదని ఉద్దేశంతో ఆ ఇద్దరినీ ఓడ పెట్టడానికి ఒక మాజీ ఎమ్మెల్యే ఇండిపెండెంట్గా పోటీ చేసి ఫండింగ్ ఇవ్వడం జరిగింది వంద శాంతం ఆమె మాటల్లో వాస్తవం ఉంది, తెలంగాణ ఉద్యమకారులకు మనవి మెదక్ లో ఉన్నటువంటి బి ఆర్ఎస్ పార్టీలో కష్ట కాలమే అది టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ అయినప్పుడే దాని పని అయిపోయింది ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్రం ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానిస్తున్నాం.



# తెలంగాణ ప్రజలపై కుట్ర చేసింది కల్వకుంట్ల కుటుంబమే

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణంలో బుధవారం రోజున కోరుట్ల పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల అధ్యక్షులు కొంతం రాజం లు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్లు తెలంగాణ ప్రజల ధనాన్ని కుట్ర చేసి దోచుకున్నది కల్వకుంట్ల కుటుంబమేనని అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందే కాకుండా దొంగ తనం చేసిన నేరస్తుడే దొంగ దొంగ అని అరిచినట్టుగా టిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి బయటకు వస్తే స్థానిక ఎమ్మెల్యే తండ్రి మాజీ ఎమ్మెల్యే 100 కోట్ల మేర కాళేశ్వరం ప్రాజెక్టులో కాంట్రాక్ట్ బినామీలకి ఇచ్చి అవినీతికి పాల్పడిన విషయం బయటకు వస్తుందని, ధర్నాలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని,మీ నాయకుడు కేసీఆర్ బిడ్డ కవిత చెప్పిన విషయం మర్చిపోయి ,కోరుట్ల లో ధర్నా చేయడం విడ్డూరం అని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేనప్పుడు సిబిఐ విచారణ ఆదేశిస్తే మీకు వచ్చిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు...ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యకల నర్సయ్య,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,వెంకటేశ్వర స్వామి దేవస్థానం డైరెక్టర్ చికివేరి విజయ్,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉప అధ్యక్షుడు సైదు గంగాధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుధవేణి రవి,తదితరులు పాల్గొన్నారు.



# గణపతి హెూమం మహా అన్నదానం.

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భీమునిదుబ్బ డాక్టర్ రామచంద్రన్ ఇంటిముందు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం గణపతి హవనం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విచ్చేసిన పట్టణ ప్రముఖులకు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కండువా కప్పి సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే బుధవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు ఇట్టి అన్నదాన కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రముఖులు ప్రజలు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఆ వినాయకుని కృపకు పాత్రులైనట్లు తిరుమల గంగాధర్ తెలిపారు



# కొప్పోల్ లో గణేష్ విగ్రహాల వద్ద అన్న ప్రసాద వితరణ.

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపూడ్.. మండలంలో ని కొప్పోలు లో శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముదిరాజ్ కాలనీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి గణేష్ ని దగ్గర బుధవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదనం కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 సెప్టెంబర్ 2025

# అత్యాశ మోసానికి దారితీస్తుంది :

అదనపు ఎస్పీ మహేందర్ ప్రజాగొంతుక (పాపన్నపేట సెప్టెంబర్ 3)అత్యాశ కు పోయి ఆన్ లైన్ మోసాల బారిన పడవద్దని మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్ అన్నారు . బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా భద్రత,సైబర్ నేరాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చరవాణి లో గుర్తు తెలియని లింకులు ఓపెన్ చేయడం సరికాదన్నారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అలాగే జిల్లాలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారిపై షీ టీం ఉక్కుపాదం మోపుతుందని తెలిపారు. అంతేకాకుండా అఘాయిత్యాలకు పాల్పడుతున్న వారి కోసం షీ టీం కు సంబంధించిన ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయని తెలిపారు. ఇటీవల కొంతమంది మహిళలను వేధిస్తున్న వారిని షీ టీం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కటకటాలకు పంపారని గుర్తు చేశారు. ఆకతాయిలను ఆట కట్టిస్తుందని అన్నారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కొని జీవితాలు నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. శిక్షలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే యువత డ్రాగ్స్, సిగరెట్, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసైబర్ క్రైమ్ డిఎస్పీ సుభాష్ చంద్రబోస్,షీటీం ఏఎస్ఐ వెంకటయ్య,ప్రమీల,డ్రగ్స్ నిర్మూలన అధికారి సతీష్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు తదితరులు ఉన్నారు.








# ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలి

వరకాంతం జంగారెడ్డి ఆదిమహా విష్ణ దేవాలయ ఛైర్మన్ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో ప్రతిభ యూత్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ప్రతిభా యూత్ అసోసియేషన్ కు విగ్రహ దాత శ్రీ ఆదిమహావిష్ణు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగి ఉండాలని దైవం ముందు అందరూ సమానమని,ఎక్కువ తక్కువ, ఉన్నవారు లేనివారు అనే భేదం ఉండదని ఆయన అన్నారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా గ్రామంలో ప్రతి వాడ వాడలో వీధి వీధినా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న నిర్వహకులకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. దైవభక్తి కలిగి ఉన్నప్పుడు మంచి మార్గంలో నడవడానికి ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. దైవభక్తి ఉన్నవారికి భయము శ్రద్ధ అంకితభావం ఉంటాయని అన్నారు. మంచి మార్గంలో న్యాయమైన మార్గంలో నడవడానికి దైవభక్తి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఈ యొక్క గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు దిగ్విజయంగా ముగించాలని ఆయన కోరారు ఈ యొక్క కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు పన్నాల రాజురెడ్డి మల్కాపురం తిరుమల్,బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షులు ఏసూరి నరసింహ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మైసయ్య సురుగు శ్రీనివాస్ గౌడ్ రేణుక ఎల్లమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు బొమ్మ కిష్టయ్య ప్రతిభ యూత్ అసోసియేషన్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాబు శంకర్ ఉపాధ్యక్షులు ఏసూరి గిరి, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి రాజు కోశాధికారి బొమ్మ బిక్షం సాంస్కృతి కార్యదర్శి చీమ కండ్ల శ్రీనివాస్ ఊదరి రమేష్ బొమ్మ సాలయ్య బొమ్మ యాదయ్య మల్కాపురం సుగుణమ్మ, చీమకండ్ల మైసయ్య చింతకింది రమేష్ బొమ్మ రాములు ఊదరి రవి బొమ్మ రాములు బొమ్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన - రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుకు న్యూస్ నర్సంపేట బీజేపీ నల్లబెల్లి మండల కార్యదర్శి పున్నం కృష్ణ మూర్తి గారి తల్లి పున్నం నర్సమ్మ గారు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి నర్సమ్మ మృతి పట్ల సంతాపం తెలిపి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వారి వెంట మండల అధ్యక్షులు తడుక వినయ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి,కోశాధికారి మురికి మనోహర్,సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు,వల్లే పర్వాతలు,బూత్ అధ్యక్షులు దేస్లా, మండల నాయకులు సాంబయ్య, సారయ్య,నాగిరెడ్డి గారు పాల్గొన్నారు.





# నంచర్ల ఎక్స్ రోడ్డులో యూరియా కొరతపై రైతుల రాస్తారోకో

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం నంచర్ల ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం తెల్లవారుజాము నుంచి రైతులు యూరియా కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. యూరియా సరఫరా లేకపోవడంతో రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడ్డారు. ఆగ్రహించిన రైతులు నడిరోడ్డుపై ధర్నా చేసి, వాహనాలను అడ్డుకోగా, పోలీసులు వచ్చి శాంతింపజేశారు.పంటల ఎదుగుదలకు యూరియా లేకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఇలాంటి కొరత లేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. సెప్టెంబర్ 2న జిల్లాకు 1,500 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగినప్పటికీ, పంపిణీలో జాప్యం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి, సరఫరా సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ ధర్మపురి మండల కేంద్రంలో ఈ రోజు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ధర్మపురి సీఐ రాంనరసింహారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురవుతున్న వారిలో యువత ఎక్కువమంది ఉన్నారని, మొబైల్ ఫోన్లలో ఆకర్షణీయమైన ప్రకటనలు చూసి అత్యాశతో మోసగాళ్ల వలలో పడకూడదని హెచ్చరించారు.ముఖ్యంగా విద్యార్థిలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని స్పష్టం చేశారు. అలాగే లాటరీ గిఫ్టులు, మల్టీ లెవల్ మార్కెటింగ్, క్రిప్టో కరెన్సీ, డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరానికి గురైనప్పుడు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్, కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ మిత్ర, పోలీస్ సిబ్బంది నరేష్, ముస్తఫా, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రత్యేక పూజలు నిర్వహించిన

ఆర్పీ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి చూపరులను ఆకట్టుకుంటున్న గణనాథుని విగ్రహంప్రజా గొంతుక న్యూస్,(సెప్టెంబర్ 3) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ 23వ వార్డు లో గణేశుడి విగ్రహం వద్ద బుధవారం ఆర్పీ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి నిర్వహించారు. గణేష్ ని ఆశీస్సులతో విఘ్నాలు తొలిగి ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.శివ లింగాన్ని లంబోదరుడు నిద్రిస్తూ చేతితో పట్టుకున్నట్లు విగ్రహం ఉండడంతో పట్టణ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటుంది. వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో వార్డులో నాగశేషుని మీద సేద తీర్చుతూ సోపానంలో నిద్రిస్తున్న గణేష్ ని రూపం అపురూపమని ఆర్పీల అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి అన్నారు. వారియర్స్ యూత్ ఆధ్వర్యంలో ఆమె ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిడమర్తి మధు, కమిటీ సభ్యులు వల్దాస్ శివ, పిడమర్తి మణికంఠ, కొండ సన్నీ,పిడమర్తి మణికంఠ, మనోజ్, శివమణి, పండు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

పోచం రాల్ లో పంటలను పరిశీలించిన ఎమ్మెల్యేరోహిత్ ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 3 ) అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ స్పష్టం చేశారు. బుధవారం హవేలి ఘనపూర్ మండలం పోచం రాల్ గ్రామంలో భారీ వానలతో నష్టపోయిన రైతుల పంట పొలాలు, బోరు బావులను పరిశీలించి అన్నదాతలకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో రైతు పాలన నడుస్తుందన్నారు.గత పాలకులు ఏనాడూ రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.వానలతో పాడైన వాటిని వెంటనే మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలపై ఫోన్ లో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ తో అక్కడించే మాట్లాడారు. వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లక్కర్ శ్రీనివాస్, నోముల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:విఘ్నాలు తొలగి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శ్రీ శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని మామిళ్లగడ్డ లో గణేష్ మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నదాన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు జహంగీర్, లింగరాజు ,కృష్ణ, పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం నాచిన పెల్లి గ్రామ పంచాయితీ లో పనిచేసే తాటికాయల కుమారస్వామి మరణించి ఈరోజు అనగా బుధవారం నాటికి తొమ్మిదవ రోజు కావున మృతుని కుటుంబాన్ని పరామర్శించి దుగ్గొండి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గూడెపు అమరేందర్ 25 కేజీల బియ్యాన్ని అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నల్ల బాబురావు మండల ఉపాధ్యక్షుడు మనుబోతుల శివకుమార్ ప్రధాన కార్యదర్శి కోలగాని కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గర్భిణీ మహిళలకు రాజన్న మాతృదేవోభవ కానుక

ప్రజా గొంతుక న్యూస్ 03 09 2025మెదక్ జిల్లా వెల్దుర్తినర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు తన సొంత నిధులతో గర్భిణీ మహిళలకు ప్రోటీన్ పౌడర్ మరియు ఐరన్ టానిక్ కిట్లను ఉచితంగా పంపిణీ చేసే "మాతృదేవోభవ" కార్యక్రమాన్ని మాసాయిపేట, వెల్దుర్తి మండలంలో ప్రారంభించారు. తల్లి గర్భాశయంలో శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం చేపట్టిన ఈ కార్యక్రమంలో మొదటి విడతగా 2,000 కిట్లు పంపిణీ చేయగా, ప్రతి సంవత్సరం 10,000 ప్రోటీన్ కిట్లను పేద మరియు మధ్యతరగతి గర్భిణీ స్త్రీలకు అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే సమాజ ఆరోగ్యం అని, పోషకాహారం లోపం వల్ల కలిగే సమస్యలను తగ్గించేందుకు ఈ ప్రయత్నం కొనసాగుతుందని పేర్కొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ. మహిళ భవన నిర్మాణానికి స్వస్థలం బహూకరించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) సెప్టెంబర్:03:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, నరసాయపల్లి గ్రామంలో బుధవారం నాడు మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరు ప్రతాప్ రెడ్డి వారి స్వగ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డి మరియు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామెడీ రమేష్ రెడ్డి, మండల పార్టీ నాయకులతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది. మరియు మహిళా భావనానికి వారి వారసత్వంగా వస్తున్నటువంటి వారి తాతగారు తల్లిదండ్రులు నివసించినటువంటి 140 గజాలు ఉన్న ఇంటి భూమిని వారి జ్ఞాపకార్థకంగా మహిళా భవనానికి బహుమతిగా బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నా సొంత గ్రామంలో గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, మోడల్ హై స్కూల్ ఏర్పాటుకు సొంతగా స్థలాన్ని కేటాయించి, 50 లక్షలతో మంజూరు చేపించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, ఆ కార్యక్రమాలకు కొందరు నాయకులు అడ్డుపడి తప్పుతోవ పట్టించినప్పటికి, మళ్ళీ ఇపుడు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 55 లక్షలతో నెంబర్ వన్ మోడల్ హై స్కూల్ గా నిర్మించామన్నారు. అదేవిధంగా గ్రామంలో కోటి రూపాయల నిధులతో రోడ్లను నిర్మించామని, కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ రెండు సంవత్సరాల కాలంలో, ఇన్చార్జిగా ఉంటు, మూడు నుండి నాలుగు కోట్ల నిధులను ఏర్పాటు చేశానన్నారు. ఎడ్యుకేషన్ సొసైటీకి దాదాపు 14 ఎకరాల భూమిని కొనుగోలు చేసి డొనేట్ చేసినట్లు తెలియజేశారు. మరియు ఎస్టి బాలికల పాఠశాలకు నర్మెటలో నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి డొనేట్ చేశానని, ఇప్పుడు ప్రస్తుతం సుమారు 1000 మంది బాలికలకు పైగా చదువుకుంటున్నారన్నారు. మరియు అదే విధంగా అదే గ్రామానికి చెందిన మహిళా సిఏ స్రవంతి మాట్లాడుతూ, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిన్ననాటి నుండి పుట్టి పెరిగిన 140 గజాల ఇంటి స్థలాన్ని మా మహిళా సంఘానికి బహుకరిస్తున్నందుకు, వారి సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం, జిల్లా కాంగ్రెస్ నాయకులు బోయిన శ్రీనివాస్, మారెళ్ళ భాస్కర్ రెడ్డి, రావుల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనకచంద్రం, మండల కార్యదర్శి బూరుగు శంకర్ గౌడ్, మరియు యూత్ కాంగ్రెస్ అభిమాన నాయకులు, పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానం చీకట్లో ఉన్నవారికి వెలుగునిచ్చే మహోపకారం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ,, నేత్రదానం మహోన్నతమైన దానం, ఇది చీకట్లో ఉన్నవారికి వెలుగునిస్తుంది. ఒకరి మరణం తర్వాత వారి నేత్రాలు ఇద్దరికి కాంతిని ప్రసాదించగలవు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ పవిత్ర దానంలో భాగస్వాములు కావాలి అని విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రేరణనిచ్చారు. సదస్సులో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి మెర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సీనియర్ జర్నలిస్ట్ తాడూరు కరుణాకర్, మాజీ సర్పంచ్ మహేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రేమసాగర్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ,, సమాజంలో ఇంకా మూఢనమ్మకాలు, అవగాహన లోపం వలన నేత్రదానం చేయడంలో చాలా మంది వెనకడుగు వేస్తున్నారు. కానీ ఓదెల, అబ్బిడిపల్లి గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా నేత్ర, అవయవదానం చేయడానికి తీర్మానం చేయడం గొప్ప విషయం అన్నారు. అలాగే ఈ అవగాహన కార్యక్రమంలో నేత్రదానం ప్రాధాన్యం, దాని వల్ల లభించే అమూల్యమైన ఫలితాలను వివరించారు. మరణానంతరం కేవలం కొన్ని గంటల్లోనే నేత్రాలను దానం చేయవచ్చని, ఆ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. ఒకరి చిన్న త్యాగం ద్వారా ఇద్దరు అంధులకు దృష్టి ప్రసాదించవచ్చని ఉదాహరణలతో వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన పెంచుకోవాలని, కుటుంబ సభ్యులు కూడా దానంపై ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తరువాత నేత్రదానంపై అవగాహన కల్పించే కరపత్రాలను ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కలసి నేత్ర, అవయవదానం పై ప్రతిజ్ఞ చేశారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నరహరి, పురుషోత్తం రెడ్డి, శంకర్రావు, మెరుగు సారంగం, కే. మల్లేశం, చింతకింది కనకయ్య, కామన్‌పూర్ లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అల్లం సతీష్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






# కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలో భారీ చేరికలు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం, బొల్లికొండ గ్రామంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుంచి కార్యకర్తలు భారీగా భారతీయ జనతా పార్టీ బిజెపి లో చేరారు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్రావ్, పవన్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు, బిజెపిలో చేరారు వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో ఈ చేరికలు జరిగాయిమండల అధ్యక్షులు నాయిని అనూష అశోక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారుఈ సందర్భంగా గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీల పట్ల ప్రజలు విసుగు చెందారని, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల పట్ల ఆకర్షితులయ్యారని తెలిపారు అందుకే రానున్న రోజుల్లో బిజెపి మాత్రమే సరైన ప్రత్యామ్నాయమని ప్రజలు భావిస్తున్నారని, పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని అన్నారు ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేస్తున్న రెండు పార్టీలకు రానున్న స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, నెక్కొండ మండల ఉపాధ్యక్షులు దామచర్ల రామారావు, కాసుల రంజిత్, ప్రధాన కార్యదర్శి రాంపల్లి రాజగోపాల్, కార్యదర్శి కొయ్యడ అనిల్, మల్లం పద్మ, మల్లేష్, సీనియర్ నాయకులు కాసుల రత్నయ్య, తాళ్లూరి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ పింగిలి మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సింగారపు సురేష్, అంబాల రాంగోపాల్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు లావుడియా శ్రీనివాస్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు జమ్ముల సుధాకర్, ఉల్లంగుల రాజు, కందుకూరి వెంకన్న, బొడ్డు యాదగిరి, లావుడియా లక్పతి, బానోత్ వెంకన్న, నరేష్, గూగుల్ సాగర్, దేవేందర్, నాగరాజు, రాకేష్, బొమ్మనపల్లి జయప్రకాష్, వి అనిల్, ఇతర కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# రజాక్ మియా వీడ్కోలు, ఊరంతా ప్రతిధ్వనించిన గౌరవ క్షణాలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం కనగర్తి జె గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించిన ఎం.డి. రజాక్ మియా కి ఘనమైన వీడ్కోలు కార్యక్రమం జరిగింది. 2015 నుండి 2025 ఆగస్టు 31 వరకు పది సంవత్సరాలపాటు విద్యాసేవలో నిరంతర కృషి చేసిన రజాక్ మియా పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కలిసి ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు.ఉపాధ్యాయుడి సేవలను గుర్తిస్తూ విద్యార్థులు ప్రత్యేకంగా ఆయనను ఎడ్లబండిపై ఊరంతా ఊరేగింపుగా తీసుకెళ్లి గౌరవించారు. విద్యార్థులే స్వయంగా బండి లాగుతూ గురువుపై తమ కృతజ్ఞతను వ్యక్తం చేయడం విశేషం. గ్రామంలో ప్రజలు పూలవర్షం కురిపించి విద్యార్థుల ఉత్సాహానికి తోడయ్యారు. ఆయన విద్యార్థులలో క్రమశిక్షణ, విలువలు, సమాజపట్ల బాధ్యతలు పెంపొందించేందుకు చేసిన కృషిని అందరూ గుర్తుచేసుకున్నారు.వీడ్కోలు సభలో మాట్లాడిన తోటి ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు గురువు అనేది ఒక దీపస్తంభంలాంటిది, తన కాంతితో అనేక జీవితాలను వెలిగిస్తాడు. రజాక్ మియా సేవలు భవిష్యత్ తరాలకూ స్ఫూర్తి అని కొనియాడారు. విద్యార్థులు కన్నీటి కళ్లతో మీరు మా జీవితాలను మలిచిన నిజమైన మార్గదర్శి" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా రజాక్ మియా మాట్లాడుతూ, గురువుగా సేవ చేయడం నా అదృష్టం. విద్యార్థుల విజయమే నా జీవితానికి అర్థం అని అన్నారు. ఆయనకు శాలువా, పూలమాలలు అర్పించి సన్మానం చేశారు. కార్యక్రమానికి హాజరైన వారందరూ గురువు సేవలను గుర్తుచేసుకుంటూ ఆయనకు సంతోషభరితమైన భవిష్యత్తు కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో ఓదెల ఎంఈఓ రమేష్,ఎలుగేడు ఎంఈఓ నరేంద్రా చారి, రాష్ట్ర నాయకులుపాఠశాల ఉపాధ్యాయ బృందం కనగర్తి గ్రామ ప్రజలుమరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గణనాథులను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవినాయక నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం పెద్దపల్లి నియోజకవర్గంలోని ,ఓదెల మండలంలోని పలు గ్రామాల్లో పలు మండపాలల్లో ఏర్పాటు చేసిన గణనాథులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుతదుపరి ఆయా గణేష్ మండపాల నిర్వహకులు ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అలాగే గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో మరియు రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయా మండపాల కమిటీ సభ్యులు,మహిళలు,భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# చంద్రు తండా శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్

## శాశ్వత మండపానికి సమ్మి గౌడ్ చిలువేరు విరాళం

మండపం ఏర్పాటుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సమ్మిగౌడ్ ప్రజాగొంతుక/ కేసముద్రం/ సెప్టెంబర్ /3 కేసముద్రం మండలం చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శాశ్వత వినాయక మండపం ఏర్పాటుకు తండా పెద్దలు,అసోసియేషన్ సభ్యులు గత సంవత్సరం అడగగా ఈ ఏడాది ఇస్తానని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం అడిగిన వెంటనే స్పందించి కాంగ్రెస్ మండల నాయకులు సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ వారు ఏర్పాటు చేసుకున్న శాశ్వత వినాయక మండపానికి విరాళం అందజేసి మాట నిలబెట్టుకున్నారు.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ ఏకదంతుని వినాయక మండపం ఏర్పాటులో నేను భాగస్వామిని అయినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని,మీరు భక్తితో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం పట్ల ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... అన్నా అని అడిగిన వెంటనే స్పందించి మాకు విరాళం అందజేయడం మీ ఉన్నతమైన వ్యక్తిత్వానికి నిదర్శనమని అందుకు మా నుండి మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాం అని, ఇలాంటి వ్యక్తి ఏమీ ఆశించకుండా మండల కేంద్రంలోని పలు రకాల కార్యక్రమాలకు సహాయార్థం ముందుండి చేస్తున్నందుకు ఆయనకు మనం ఎల్లవేళలా తోడుండాలని,వారికి వారి కుటుంబానికి విఘ్నేశ్వరుడు విఘ్నాలను తొలగించి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్టైశ్వర్యాలతో సంపన్నులై ఉండేలా ఆ వినాయకుడి ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉంటాయని అన్నారు..కార్యక్రమంలోలి భూక్య శ్రీనివాస్ నాయక్,బానోత్ లాలు, బానోత్ రాజు,బానోత్ అశోక్,మాలోత్ బాలు, గుగులోత్ బాలు, బానోత్ హచ్చు,బానోతు రవి,భూక్య బాలు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# గణనాధుని సన్నిధిలో హిందూ స్వరాజ్ యూత్ సంబరాలు

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం కేంద్రంలో హిందూ స్వరాజ్ యూత్ గణేష్ నవరాత్రి ఉత్సాహాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ సంతోషంగా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవడం జరిగింది ఇందులో ప్రజలు మహిళ మనులు మరియు స్వరాజ్ సభ్యులు బత్తిని రమేష్ ఆవుల చందు వేల్పుల మహిపాల్ మధు రాకేష్ స్వామి శ్రీకాంత్ దాల్వ మధు గణేష్ శీను మరియు యూత్ సభ్యులు అందరు పాల్గొనడం జరిగింది



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

గురువారం04 సెప్టెంబర్ 2025

# వినాయకుని మండపం వద్ద అన్నదానం





ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగారం గ్రామంలో నాల్గవ వార్డులో ఏర్పాటుచేసిన గణనాధుని మండపం వద్ద, ఏళ్ల చంద్రారెడ్డి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాడు, ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని గణనాధుని దర్శించుకున్నారు, మహిళలు పెద్ద ఎత్తున లక్ష్మీ పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు, ఇజ్జగిరి నరేష్, చల్ల రమేష్ రెడ్డి, కొప్పురపు రాజు రెడ్డి, ఇజ్జగిరి నారాయణ, తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జీలకుంటలో భక్తి పరవశంగా మహా అన్నప్రసాద వితరణ







ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలం జీలకుంట గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో బుధవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం నుంచే ఆలయ ప్రాంగణం భక్తుల రాకతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి, 108 రకాల పిండి పదార్థాలు సమర్పించిన తరువాత కార్యక్రమం ప్రారంభమైంది. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మహాభోజనాన్ని స్వీకరించారు. ఆధ్యాత్మికత, సమాజ సేవ కలగలిసి సాగిన ఈ మహెూత్సవం చూసిన ప్రతి ఒక్కరి హృదయాలను హత్తుకుంది. అన్నప్రసాద దాతలు వంగల అక్షిత,సుదర్శన్ రెడ్డి, కట్కూరి చందన, రాజిరెడ్డి దంపతులుఆధ్వర్యంలో ఈ పుణ్యకార్యం విజయవంతంగా జరిగింది.దేవాలయం చుట్టూ పండుగ వాతావరణం అలరారగా, పెద్దలు,చిన్నలు అందరూ ఒకే చోట భోజనం చేస్తూ సంతోషం పంచుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత కలసి భక్తులకు అన్నప్రసాదం వడ్డించగా, ఎలాంటి అసౌకర్యం కలగకుండా శ్రద్ధగా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులను అందరూ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ,, అన్నప్రసాదం పంచుకోవడం అంటే భక్తి, దానం, సేవల సమ్మేళనం. ఇలాంటి మహెూత్సవాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయి అని పేర్కొన్నారు.

# కొత్త రేషన్ కార్డులకు రేషన్ బియ్యం...

## సంతోషం వ్యక్తం చేస్తున్న యువకులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన విధంగా నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడంతో బచ్చన్నపేట మండలం ,గోపాల్ నగర్ గ్రామంలో బుధవారం రోజున నూతన రేషన్ కార్డుల పై రేషన్ బియ్యం తీసుకోవడంతో యువకులు హర్షం వ్యక్తం చేశారు. పెండ్లి లై కొన్ని సంవత్సరాలైనా రేషన్ కార్డు లేక ఇబ్బందులకు గురయ్యామని ,కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వడం రేషన్ బియ్యం ఇవ్వడం గొప్ప విషయమని కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగారబోయిన ఐలయ్య,సిరిపాటి సాయి, పస్తం నవీన్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా జంగిటి నరేశ్

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు నగరీగారి ప్రీతం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి నరేష్ ని టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ గా నియమించడం జరిగింది, ఈ సందర్భంగా జంగిటి నరేష్ మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డా నన్ను గుర్తించి నాకు ఎంత గొప్ప అవకాశం కల్పించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు జనగామ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆరే ప్రశాంత్ గౌడ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అభ్యున్నతికి కృషి చేస్తానని నాపై నమ్మకంతోఈ బాధ్యత ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, అదేవిధంగా ఎల్లవేళలా నన్ను ప్రోత్సహించి నాకు సహకరించిన మా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిధే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఉపచారి ఉప సర్పంచ్ మల్లేష్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ వార్డ్ మెంబర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ నాయకులు అందరికీ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, అన్ని స్థాయిలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తలియజేశారు.



# మల్లిఖార్జున యూత్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన శ్రీ మల్లిఖార్జున యూత్ ఆధ్వర్యంలో స్థానిక కురుమ సంఘంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.యూత్ అధ్యక్షుడు బండ సిద్దిలింగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదానంకు బండ సుగుణ,కోరే మల్లేశం - మమత దంపతులు ప్రసాద వితరణ చేశారు.వారికి యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.వారు మాట్లాడుతూ అన్ని దానాలలో కెళ్ళ అన్నదానం గొప్పదని,అన్నం పర బ్రహ్మ స్వరూపం అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# వినాయక మండపంలో ఘనంగా కుంకుమార్చనలు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో గోపాల్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ యూత్ అసోసియేషన్ వినాయక మండపం వద్ద బుధవారం రోజున భక్తి శ్రద్ధలతో మహిళలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహిళల ఆధ్వర్యంలో కుంకుమార్చనలు ఘనంగా జరిపారు. భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామస్తులు, యువకులు, పిల్లలు అందరూ ఉత్సాహంగా పాల్గొని పూజలు చేసి వినాయకుడిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న వేద పండితులు వినాయకుని ఆరాధనతో విఘ్నాలు తొలగిపోతాయని, కుటుంబలు సుఖశాంతులు కలుగుతాయని భక్తులకు తెలిపారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడుగుర్రంపోడు మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పసుపులేటి మధు సూచించారు.బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో మండల ముఖ్య నాయకులు, ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలు సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులను తెరిచి తమ డబ్బులను పోగొట్టుకోవద్దని అన్నారు. అదేవిధంగా త్వరలో నిర్వహించనున్న వినాయక నిమజ్జనం ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదని ఎవరైనా డీజేలు పెడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అదేవిధంగా ఇసుకను కూడా అనుమతి లేకుండా ఎవరూ తీసుకురాకూడదని అనుమతి లేకుండా ఇసుకను వాడినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు గైకొని మైనింగ్ శాఖకు పంపడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సూదిని జగదీశ్వర్ రెడ్డి,నిమ్మల యాదగిరి రెడ్డి, వెలుగు రవి ముదిరాజ్,జాల నరసింహ,వెలుగు సత్యనారాయణ,మండలకేంద్ర మరియు ఇతర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర మార్కెట్ చైర్మన్ల ఫోరం ముఖ్య సలహాదారులుగా ఎంపికైన కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి

ప్రజా గొంతుక/ కేసముద్రం /సెప్టెంబర్ /3తెలంగాణ రాష్ట్రం మార్కెట్ చైర్మన్ లా ఫోరం హైదరాబాదులోని కొంపల్లిలో శుభం హెూటల్ లో జరిగిన మార్కెట్ చైర్మన్ల అందరూ సమావేశమై రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డినీ ఎంపిక చేశారు.గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ :- గత రెండు పర్యాయాలు మార్కెట్ కమిటీ చైర్మన్గా మరియు మూడుసార్లు సర్పంచ్ గా ఎంపీటీసీగా సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన సీనియర్ మార్కెట్ చైర్మన్,44 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలను అధిరోహించి ఈరోజుకి మొక్కవోని దీక్షతో పనిచేస్తున్నారని నియాడారు... తెలంగాణ రాష్ట్రంలోనే కేసముద్రం మార్కెట్ కు ప్రత్యేకమైన వ్యవస్థ ఉన్నది కమిషన్ లేకుండా రైతుల దగ్గర నేరుగా కొనుగోలు చేసి వారికి వెంటనే డబ్బులు చెల్లించే విధానం ఎక్కడ కూడా లేదు గత కరోనాకాలంలో కూడా కేసముద్రం మార్కెట్కు భారత దేశ ప్రధానమంత్రి మోడీ గారిచే అవార్డును కూడా సొంతం చేసుకోవడం జరిగింది. 44 సంవత్సరాల రాజకీయ జీవితంలో సంజీవరెడ్డి గారు చేసిన సేవలకు ఏమిచ్చినా తక్కువేనని వారంతా కొనియాడారు... ఈ సందర్భంగా గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ చైర్మన్ పదవి అనేది ఒక ముళ్ళ కిరీటం లాంటిది రైతులకు ఎటువంటి కష్టనష్టాలు రాకుండా ప్రతి ఒక్క మార్కెట్ చైర్మన్ చూసుకోవాలన్నారు పదవి అనేది అలంకారప్రాయం కాకుండా ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ పార్టీ కూడా సేవ చేయాల్సిన అవసరం ఉన్నదని వారు తెలిపారు చిన్న చిన్న మార్కెట్ కమిటీ చైర్మన్లు వారు కూడా ప్రలోభాలకు లొంగకుండా రైతులకు వ్యాపారస్తులకు ప్రభుత్వానికి బాసటగా ఉంటూ ముందుకు నడవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన మార్కెట్ చైర్మన్ లు సంజీవ రెడ్డి గారిని సత్కరించి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని మార్కెట్ చైర్మన్లు పాల్గొన్నారు...



# నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఇరుగు ప్రకాష్ నియామకం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా,బచ్చన్నపేట మండలం, నాగిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులుగా ఇరుగు ప్రకాష్ ను నియమిస్తూ జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నియామక పత్రాన్ని తన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, మండలంలో, జిల్లాలో ,రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవడానికి గ్రామస్థాయి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఎన్నికైన నూతన అధ్యక్షుడు ఇరుగు ప్రకాష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సహకరించిన మండల నాయకులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అదేవిధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు నాగిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా ఎన్నికైనందుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ , తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి,తాతిరెడ్డి రామకృష్ణ రెడ్డి,గొల్లపల్లి మల్లేష్,పాండవుల కమలాకర్, మామిడాల కనకయ్య, మామిడాల పర్శయ్య,మంగోలు దాసు,మంగోలు బాబు,మంగోలు తిరుపతి,గడ్డరాసు శ్రీను,తదితరులుపాల్గొన్నారు.